RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:297 హైదరాబాద్, గురువారం, 22 మే 2025 పేజీలు: 12 వెల: 1.00



## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని చెప్పారు.

“పహల్గాం ఘటన నేపథ్యంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తిని దేశంలో ప్రతిఒక్కరూ గుర్తు తెచ్చుకున్నారు. దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

కేంద్రానికి అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.(



## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి దుర్మరణం

హయత్‌నగర్: హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి (. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి.

మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు.. భారీగా తరలివస్తున్న భక్తులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. భక్తులు తెలంగాణ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మహిళలు నదీ తీరాన దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నారు. పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యవేక్షించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటులో వారు ప్రయాణించారు. ఈ వార్త చదివారా: భక్తులకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం



## కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు: కేటీఆర్

నల్గొండ: నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు. చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్, భాజపా ఉమ్మడి నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ప్రజా సమస్యలు గాలికొదిలి ఇలాంటి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. ప్రజాపాలన.. కమీషన్ల పాలనగా మారిందని ఆరోపించారు.



‘ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయతీ ఎప్పటికీ ఓడిపోదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు. నల్గొండలో సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. ఇప్పటికీ చర్యల్లేవు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది. రూ.4 వేల పింఛన్ల మాట ఏమైంది” అని కేటీఆర్ ప్రశ్నించారు.

## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా

“నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది” అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

గణపతి తర్వాత పార్టీ పగ్గాలు

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

ఎంటెక్ టు నక్సలిజం

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్‌ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం



%హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం కురుస్తోంది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

%రానున్న మూడు రోజులు తెలంగాణలో వర్షాలు

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు

హైదరాబాద్: తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా షోకాజ్ నోటీసులు ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా గాంధీ భవన్‌లోనే ధర్నా చేసినందుకు చర్యలు తీసుకున్నారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సునీతారావు ఆధ్వర్యంలో మహిళా నేతలు గాంధీభవన్‌లోని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఛాంబర్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళా కాంగ్రెస్ తీవ్రంగా శ్రమించిందని.. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల విషయంలో మహిళా కాంగ్రెస్‌కు అన్యాయం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు.

%

భారత శక్తి
VOICE OF INDIAN

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ఓరేంజ్‌లో దూసుకుపోతోంది అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది.భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో వి5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి వి7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతిదారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు.సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే.అయితే 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.

హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.

# వై నాట్ పులివెందుల...

కడప, మే 21,

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగుపెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందులలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయిందివైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న కూటమి పులివెందులపై స్పెషల్ ఫోకస్ పెంచిందట. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్?టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలుపెట్టి పులివెందులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపించుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మారగా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.మహానాడు వేదికగా పులివెందులలో వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితులైన వారంతా ఇప్పుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారట. నలుగురు కౌన్సిలర్లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఇద్దరు సర్పంచ్ లతో పాటు మరో ముఖ్య నేత సైకిలెక్కుతున్నట్టు పులివెందులలో సౌండ్ విన్పిస్తోంది. ఐతే వైసీపీ నేతలు చేజారిపోకుండా జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా..నేతలు మాత్రం పార్టీ మారేందుకే సిద్ధమయ్యారన్న చర్చ నడుస్తోంది.మహానాడు వేదికగా?పులివెందులలో వైసీపీని ఖాళీ చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పబోతున్నారన్న వార్త ఆపార్టీలో ఫుల్ జోష్ ను నింపుతోందట. ఇదే నిజమైతే పులివెందులలో కూడా వైసీపీకి ఎదురీత తప్పదా అన్న వార్తలు విన్పిస్తున్నాయి. అయితే చంద్రబాబు వేసే రాజకీయ వ్యూహాలను జగన్ ఎలా ఎదుర్కోబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. బాబు వేసే పొలిపటికల్ స్కెచ్ లకు ధీటుగా ఎలా అడుగులు ముందుకు వేయబోతున్నారనేది చూడాలి

# అందుబాటులోకి పురమిత్ర సేవలు

## గంటల్లో సమస్యలు పరిష్కారం

విజయవాడ, మే 21

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రెండు పౌర ఫిర్యాదుల పరిష్కార వేదికల మధ్య పోటీతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ప్రధానంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పౌర సేవల కోసం మునిసిపల్ శాఖ కొద్ది నెలల క్రితం తెచ్చిన పురమిత్ర యాప్ గంటల్లో సమస్యలు పరిష్కరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పౌర ఫిర్యాదుల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం అందుబాటులోకి తెచ్చిన పురమిత్ర యాప్ ప్రజలకు నాణ్యమైన పౌర సేవల్ని అందించడంలో తోడ్పడుతోంది.పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఎవరికైనా కనీస అవసరాలు.. పట్టణ ప్రాంతాల్లో పన్నులు వసూలు చేసేందుకు ఉండే ఉత్సాహం పౌర సేవల విషయంలో ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన పౌర సేవల కోసం మొబలై? అప్లికేషన్‌ను పురపాలక శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.పుర మిత్ర యాప్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుంటే చాలు ఫిర్యాదిదారుడు ఎక్కడి నుంచైనా ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు. శానిటేషన్, పబ్లిక్ హెల్త్, తాగునీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పట్టణ పేదరిక నిర్మూలన, మునిసిపాలిటీల్లో పరిపాలనా వ్యవహారాలు, ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, రెవిన్యూ వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి.పట్టణ ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. ఏ చిన్న అవసరం వచ్చినా మునిసిపల్ కార్యాలయాలను, సచివాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించేలా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిర్యాదును 12 నుంచి 24 గంటల వ్యవధిలోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుతం పురమిత్ర యాప్‌లో శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో 53రకాల సేవలు, తాగునీటి సరఫరాపై నాలుగు రకాల సేవలు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 13 రకాల సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనలో 12 రకాల సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సేవల్లో 6 రకాలు, ఇంజనీరింగ్ విభాగంలో 16 రకాల సేవలు, స్ట్రీట్ లైట్స్ సమస్యలు 3 రకాలు, రెవిన్యూ సంబంధిత సేవల్లో 12 రకాల సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల్లో కలిపి 100కు పైగా పౌర సేవల్ని తక్షణమే అందించేలా ఏర్పాటు చేశారు.పురపాలికల్లో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించేలా ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఫిర్యాదులు అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు, నేరుగా ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లోనే ఫోటోలు తీసేందుకు అవకాశం కల్పించారు. ఫిర్యాదులను టెక్స్ట్, వాయిస్ మెసేజీల రూపంలో పంపొచ్చు. సమస్య తీవ్రతను బట్టి తక్షణం స్పందించేలా అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించారు."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిని మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. యాప్‌ను అన్ని వర్గాల ప్రజలు వినియోగించేలా సులువుగా అర్థమయ్యేలా డిజైన్ చేశారు.ఏపీలో పౌర సేవలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అందుబాటులో ఉంది. పీజీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల్ని సమన్వయం చేస్తుంది. పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేయడానికి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.పీజీఆర్‌ఎస్‌తో పోలిస్తే పురమిత్ర అప్లికేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతోంది. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ఫిర్యాదులను కార్పొరేషన్ల పరిధిలో గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తోంది.గతంలో ప్రజా సమస్యలపై గ్రామ, వార్డుసచివాలయాలకు అనుబంధంగా పనిచేసిన వాలంటీర్ల దృష్టికి తీసుకు వెళితే వారి ద్వారా సచివాలయ సిబ్బంది మునిసిపల్ సేవల్ని అందించే వారు. ప్రస్తుతం ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సమస్యను నమోదు చేస్తే వాటిని పరిష్కరించేలా మొబైల్ యాప్ పని చేస్తోందిపురపాలక శాఖ పురమిత్ర యాప్ ద్వారా అందిస్తున్న సేవలు ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రెవిన్యూ, సివిల్ సప్లైస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో మెటా భాగస్వామ్యంతో వాట్సాప్‌లోనే పౌర సేవలు అందుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారానికి పీజీఆర్‌ఎస్‌ను వినియోగిస్తున్నారు.

=============

# రేషన్... పరేషాన్..

ఒంగోలు, మే 21 (

ఏపీలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు మరో 10 రోజుల్లో ముగియనుంది. దరఖాస్తుదారులకు మ్యారేజ్ సర్టిఫికేట్ సమస్య వెంటాడుతోంది. కార్డుల్లో సభ్యుల జోడింపు లేదా తొలగింపు, మార్పుచేర్పులకు వివాహ ధ్రువపత్రాలు అప్లోడ్ అడుగుతోందని సిబ్బంది అంటున్నారుఆంధ్రప్రదేశ్ లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుల్లో కొత్త చిక్కులు వస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 80 శాతం బియ్యం కార్డుల్లో పేర్ల తొలగిపు లేదా జోడింపు వంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.రైస్ కార్డుల్లో పేర్ల తొలగింపు లేదా జోడింపునకు పత్రాల చిక్కొచ్చిపడింది. స్వయంగా మంత్రి, ఉన్నతాధికారులు మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరంలేదని చెబుతున్నా.. దరఖాస్తు సమయంలో మాత్రం అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. మరణించిన వారి పేర్లు మినహా ఇతరుల పేర్లు రైస్ కార్డుల నుంచి తొలగించే అవకాశం లేదని సిబ్బంది అంటున్నారు.ఈ నెల 7న ప్రారంభమైన ప్రక్రియలో ఇప్పటి వరకూ 3,48,399 దరఖాస్తులు అందాయి. వీటిలో 75 శాతం అప్లికేషన్లు కుటుంబ సభ్యులను కార్డుల్లో చేర్చుకునే ప్రక్రియలో వచ్చినవే. దీనికీ ఈకేవైసీ, సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి.గ్రామాల్లో చాలా మందికి పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఉండవు. కొత్తగా పెళ్లైన వారు రైస్ కార్డులో కుటుంబసభ్యుడి పేరు చేర్చుకునేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ కావాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వీరంతా ఇప్పుడు కొత్తగా పెళ్లికార్డులు ప్రింట్ చేయించుకుంటున్నారు.సాధారణంగా పెళ్లైన 60 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయంలో పెళ్లి సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ గడువు దాటిపోతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడు పెళ్లి సర్టిఫికేట్ లింక్ పెట్టడంతో...సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పరుగులు పెడుతున్నారు. సర్టిఫికేట్ వచ్చేలాగా దరఖాస్తు గడువు ముగుస్తుందనే ఆందోళన దరఖాస్తుదారుల్లో మొదలైంది.వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ నంబరు, ఫొటో ఇస్తే దరఖాస్తు అప్లోడ్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే మ్యారేజీ సర్టిఫికేట్ అప్లోడ్ చేస్తేనే ప్రాసెస్ ముందుకు వెళ్తుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయకపోవడంతో ఈ



సమస్య వస్తుందని చెబుతున్నారు.హౌస్ హోల్డ్ డేటా ఎనేబుల్ చేయకపోవడంతో సమస్యలు వస్తు?న్నాయని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఒకే తెల్ల రేషన్ కార్డుపై...రెండు రైస్ కార్డులు ఉంటున్నాయి. కుటుంబ సభ్యులుంతా ఒకే మ్యాపింగ్ కింద ఉంటున్నారు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.హౌస్ హోల్డ్ డేటా విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని కోరుతున్నా...అధికారులు పట్టించుకోవడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు.బియ్యం కార్డుల దరఖాస్తుదారులను సర్వర్ ముప్పుతిప్పలు పెడుతోంది. ఉదయం వచ్చిన వారిని సాయంత్రం వరకూ సచివాలయాల్లో కూర్చోబెడుతోంది. సర్వర్లు సరిగ్గా పనిచేయడంలేదని, పనిచేసిన కాసేపు ఏదో సమస్యలు వస్తున్నాయంటున్నారు.మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా, సర్వర్ సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. మరో 10 రోజుల్లో రేషన్ కార్డుల దరఖాస్తులు ముగుస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# సంఘ సంస్కర్త,దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

దళితులు పంచములు కాదు.. ఆది హిందువులు అంటూనే జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారు. మన్యం సంఘాన్ని స్థాపించి దళితుల్లో చైతన్యం తెచ్చారు. జగన్ మిత్ర మండలి పేరిట దళిత బాలబాలికలకు విద్య నేర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. పలు సేవా కార్యక్రమాలతో దళిత జనోద్ధారకుడిగా, సంఘ సంస్కర్తగా, వైతాళికుడిగా నిలిచారు.. భాగ్యరెడ్డి వర్మ. మాదరి భాగయ్యగా జన్మించి సమాజ సేవా కార్యక్రమాలతో భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధి చెందిన ఆయన జయంతి ఈ రోజు... నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో అనగారిన వర్గాల గొంతుక భాగ్యరెడ్డి వర్మ 1888 సంవత్సరం మే 22 నాడు మాదిరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు జన్మించారాయన, తొలిపేరు భాగయ్య అయితే వారి కుల గురువు భాగ్యరెడ్డి అనే పేరు పెట్టారు. (రెడ్డి అంటే పాలకుడు అనే అర్థం కూడా ఉంది) చిన్నప్పటి నుండి సామాజిక స్పృహను అలవరచుకున్న భాగ్యరెడ్డిపై ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, బౌద్ధం ప్రభావం కూడా ఉంది. అంటరానితనం, దేవదాసీ వ్యవస్థ, మద్యపానం తదితర రుగ్మతలపై పోరాటాలు చేయడమే కాదు, స్వయంగా దళితులకు విద్య, ఉపాధి, సామాజిక హోదాల కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాను చూసి ఆర్యసమాజం వర్మ అనే బిరుదును ఇచ్చింది.. అలా భాగ్యరెడ్డి వర్మ పేరు వచ్చింది.అంబేద్కర్ కన్నా ముందే దేశ వ్యాప్తంగా దళితులకు అనాదిగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తిన మహానాయకుడు భాగ్యరెడ్డి వర్మ. తదనంతర కాలంలో బాబా సాహెబ్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ' మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం, ఆది హిందువులం.' అని సగర్వంగా చాటారు. అనగారిన కులాలను ఆది హిందువులు అని పిలవాలని పిలుపునిచ్చారు. భాగ్యరెడ్డి వర్మ సూచన మేరకు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వారిని ఆది హిందువులుగా గుర్తించాయి. ప్రారంభంలో జగన్ మిత్ర మండలి, ఆ తర్వాత కాలంలోఆది హిందూ మహా సభ పేరిట తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1910లో చాదర్ఘాట్ దగ్గర ఆది హిందూ పాఠశాల ప్రారంభించారు. మహాత్మా గాంధీ ఈ పాఠశాలను సందర్శించారు. కాలక్రమంలో ఆది హిందూ పాఠశాలలు 26కు విస్తరించాయి.భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానానికే పరిమితం కాలేదు. 1917లో విజయవాడలో అంటరాని కులాల సదస్సును నిర్వహించారు. ఆంధ్ర జిల్లాల్లో కూడా పర్యటించి అనగారిన వర్గాల్లో చైతన్యం తీసుకు వచ్చారు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో కన్నుమూశారు.

# శ్రీరామదూతం శిరసా నమామి గురువారం హనుమత్ జయంతి

శ్రీరాముడి దాసుడు హనుమంతుడు. 'ఓ రామదూతా! నీకు నమస్సులు' అనే భావోద్వేగంతో ఎంతోమంది భక్తులు హనుమంతుడిని సేవిస్తుంటారు. భగవత్ సేవకు కావాల్సిన అహేతుకమైన నిబద్ధత, అపారమైన శక్తి, అమితమైన భక్తి, అచంచలమైన దాస్యభావం ఆంజనేయుడి సొంతం. రామనామాన్ని స్మరించడం వల్లే ఆయన చిరంజీవిగా నిలిచాడు.

హనుమంతుడు ఎంతో శక్తిమంతుడే కాదు, భక్తిపరంగా అత్యుత్తముడు. భగవంతుడి దాసునిగా జీవించడం వల్లే ఆయన మహోన్నతిని సాధించాడు. నవవిధ భక్తి మార్గాల్లో 'దాస్యం' అనే అంగానికి ప్రతీకగా భాగవతంలో హనుమంతుడిని ప్రస్తావిస్తారు. 'హనుమంతుడు చేసింది ఒక్కటే.. శ్రీరాముడు చెప్పిన విధంగా సేవచేయడం. ప్రశ్నించలేదు, ఆలస్యం చేయలేదు. రాముడు చెప్పిన పనిని శిరసావహించి చేశాడు. లక్ష్మణుడికి ఔషధం తెచ్చే పని అప్పగించగానే.. పర్వతాన్ని ఆసాంతం తీసుకురావడం, రావణుడి నగరాన్ని ధ్వంసం చేయడం ఇలా ఎన్నో దృష్టాంతాలు కనిపిస్తాయి. సర్వదా రామదాసుడిగా ఉండాలనే కోరుకున్నాడు హనుమ. ఆయన మోక్షం కోరుకున్నవాడు కాదు. సర్వలోకాధికారాన్ని ఆశించలేదు. ఆయన కోరుకున్నది ఒక్కటే.. శ్రీరాముడి సేవ చేసే అవకాశమే తరతరాలకు దక్కాలి' అని శ్రీల ప్రభుపాదుల వారు ఆంజనేయుడి రామభక్తిని చాటారు.

భవబంధచ్ఛిదే తస్మై స్పృహయామి న ముక్తయే
భవాన్ ప్రభురహం దాస ఇతి యత్ర విలుప్యతే
(చైతన్య చరితామృత, ఆది లీల 6.42)

'ఓ ప్రభూ! మోక్షం ప్రసాదించాలనుకుంటే ప్రసాదించండి. కానీ, నేను మాత్రం మీ దాస్యభావాన్ని కోల్పోవడాన్ని మాత్రం అస్సలు ఆశించను' అని కోరాడట హనుమ. అంతటి దాస్యభక్తి వీరాగ్రణి ఆంజనేయుడు. ఒకసారి శ్రీరాముడు అగస్త్యమునితో.. 'వాలి, రావణుల శక్తులు.. హనుమంతుడి బలానికి సమానంగా రావు. శక్తి, బుద్ధి, సహనం, ధైర్యం, విజ్ఞానం- ఇవన్నీ ఆంజనేయుడిలో సమపాళ్లలో ఉన్నాయి. లంకను జయించి, సీతామాత సందేశాన్ని తెచ్చిన ఘనత పూర్తిగా అంజనీపుత్రుడిదే' అని అన్నాడట. రామాయణ, భాగవతాది శాస్త్రాల్లో హనుమంతుడి అసామాన్యమైన సాహసోపేత కృత్యాలెన్నో కనిపిస్తాయి. వాస్తవానికి అసంఖ్యాకమైన హనుమంతుడి లీలలను వర్ణించడం మనకు సాధ్యం కానిది. అయితే, నిత్యం శ్రీరాముడి గుణగణ వైభవాన్ని స్తుతించడం హనుమలో ఒక గొప్ప గుణంగా అభివర్ణించవచ్చు. ఎక్కడ శ్రీరామకథా గానం చేస్తారో.. అక్కడ హనుమంతుడు కూడా ఆసీనుడై భక్తుల సేవా సంకల్పాన్ని మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.

యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్

రామనామ గానం ఎక్కడైతే జరుగుతుందో అక్కడ హనుమంతుడు కూడా ఉంటాడన్నది భక్తుల నమ్మకం. ఈ భక్తాగ్రేసరుడు భక్తకోటికి విలువైన సూచన చేశాడని భాగవతం ద్వారా తెలుస్తుంది.

సురోవసురో వాప్యథ వానరో నరః
సర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్
భజేత రామం మనుజాకృతిం
హరిం య ఉత్తరాననయత్కోసలాన్దివమితి
(శ్రీమద్భాగవతం 5.19.8)

'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.

ఈ కలియుగంలో భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి అత్యుత్తమ మార్గం హరినామ సంకీర్తన. ఆంజనేయుడిలా మనం కూడా సేవా దాస్యభావంతో

'హరే కృష్ణ.. హరే రామ' మహామంత్రాన్ని జపిద్దాం. 'హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే' ఈ మంత్రం ద్వారా మనం కూడా శ్రీరాముడి సమీపాన్ని పొందగలం. హనుమంతుడి ఆశీస్సులతో మన భక్తి మరింత పరిపక్వమవుతుంది.

# వేసవి సెలవుల్లో తల్లి తండ్రులు పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలి

కౌతాళం

వేసవి సెలవులు పిల్లలను తమ తల్లిదండ్రులు ఎంతో శ్రద్ధగా చూసుకోవాలని బావిళ్ల దగ్గర చెరువుల దగ్గర పంపించకుండా గ్రంథాలయము వైపు మళ్లించాలని విద్యార్థులకు పుస్తకాలు చదవడం ఒక మంచి లక్షణమని కౌతాళం గ్రంథాలయ అధికారిని మధులీల పేర్కొన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో సమ్మర్ ఓరియెంటెడ్ కార్యక్రమంలో భాగంగా ఆటపాఠాలు, పుస్తక పఠనం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం అనేది ఉన్నత చదువులకు దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండి వివిధ రకాల కథలు పుస్తకాలు చదువుతూ ఉంటే ఎన్నో విషయాలు అర్థమవుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువులపై శ్రద్ధ వహించాలన్నారు.

# బెంగళూరుకు వందే భారత్ ట్రైన్...

తిరుపతి, మే 21



విజయవాడ - బెంగుళూరు మధ్య త్వరలో వందే భారత్ రైలు పరుగులు తీయనుంది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ ప్రారంభించడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు. విజయవాడ బెంగుళూరు మధ్య వందే భారత్ సర్వీస్ త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది. విజయవాడ-బెంగుళూరు మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కనుంది. విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. దీంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడుపుతారు. వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి. ఇకపై బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ట్రైన్ నంబర్ 20711 విజయవాడ- బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58, కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది. ప్రస్తుతం విజయవాడ మీదుగా మచిలీపట్నం-యశ్వంతపూర్ రైలు మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉంది. వందే భారత్ అందుబాటులోకి వస్తే బెంగుళూరులో ఉద్యోగాలు చేసే ఐటీ ఉద్యోగులతో పాటు తిరుపతికి అదనపు కనెక్టివిటీ ఏర్పడుతుంది.

# నేడు పాటల పూదోట వేటూరి సుందరరామ్మూర్తి వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

వేటూరి గా పిలవబడే వేటూరి సుందరరామ్మూర్తి 1936 న జనవరి 29 న కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో జన్మించాడు.. మద్రాసులోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్, బెజవాడలో డిగ్రీ పూర్తిచేశారు. ఆంధ్ర ప్రభ పత్రిక ఉప సంపాదకుడిగా 1956 నుంచి పదహారేళ్ళపాటు పాత్రికేయ వృత్తిలో ఉన్నారు. సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత గా మరేముందు వేటూరి దైతా గోపాలం ఆ తర్వాత మల్లాది వద్ద శిష్యరికం చేశారు. తొలినాళ్ళలో పాత్రికేయునిగా పనిచేసిన వేటూరి కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఓ సీత కథ ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. తర్వాత కొన్ని వేల పాటలను రాశారు. వేటూరి సుందరరామ్మూర్తి 8 నంది అవార్డులతో పాటు మొత్తం 14 అవార్డులు, ఒక జాతీయ పురస్కారం అందుకున్నారు. వేటూరి చాలా రకాల పాటలను రాసారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటిలోనూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. శ్రీశ్రీ తర్వాత తెలుగు సినిమా పాటకి జాతీయ ఉత్తమ సినిమా పాటల రచయిత పురస్కారాన్ని అందించారు. ఆయన మాతృదేవోభవ సినిమాకి రాసిన రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే... అనే పాటకి 1994వ సంవత్సరానికి గాను ఈ పురస్కారం వచ్చింది. ఇది తెలుగు పాటకు రెండవ జాతీయ పురస్కారం. అయితే కేంద్ర ప్రభుతం తెలుగు భాషకు ప్రాచీన భాషా హోదా ఇవ్వనందుకు నిరసనగా తన పాటకు వచ్చిన జాతీయ పురస్కారాన్ని తిరిగి ఇచ్చి వేసిన మాతృ భాషాభిమానం ఈయన వ్యక్తిత్వ శైలికి ఒక మచ్చు తునక. తెలుగు పాటకు శ్రీశ్రీ తర్వాత జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టింది వేటూరియే. ఆయన ఆఖరి సినిమా బద్రీనాథ్ లో ఓంకారేశ్వరి అనే పాటను అందించారు. 75 సంవత్సరాల వయస్సులో మే 22, 2010 న హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు.

# మత్తెక్కిస్తారు... మైమరిపిస్తారు.. దోచేస్తారు..

విజయవాడ, మే 21

అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురై యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి బార్గెట్. ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది. ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు. యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు చేసిన అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు జీవితం నాశనం చేసుకున్నారు. గతేడాది కృష్ణా జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో.. ఇలానే ఓ వీడియో చాట్ చేశారు. దాన్ని రికార్డు చేసుకున్న ఆ మహిళ.. ఎంపీడీవోను బెదిరించింది. రూ.20 లక్షల వరకు వసూలు చేసింది. అయినా వదిలిపెట్టలేదు. వీడియోలు ఉన్నతాధికారులకు పంపుతానని బెదిరింపులకు పాల్పడగా.. చివరికి ఆ ఎంపీడీవో ఆత్మహత్య చేసుకున్నారు. పని ఒత్తిడిలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వర్క్ ఫ్రం హోం చేసేవారు, విద్యార్థులు.. 22 నుంచి 35 ఏళ్ల వయసున్నవారే వీరి లక్ష్యం. ఒంటరిగా పీలవుతున్నారా? లైఫ్‌లో ఎంజాయ్‌మెంట్ కోరుకుంటున్నారా.. అంటూ తమవైపు లాగుతారు. హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి.. ఓ డేటింగ్ యాప్‌లో ఓ యువతి పరిచయం అయింది. తాను వైద్యురాలినని, విదేశాల్లో ఉంటున్నానని మాట కలిపింది. ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే.. బాగా రిటర్న్ వస్తాయని నమ్మబలికింది. అలా అతని నుంచి తనకు తెలిసిన ఖాతాకు రూ.45 లక్షలు ట్రాన్స్‌ఫర్ యించుకుంది. ఆ తర్వాత ముఖం చాటేసింది. మోసపోయానని గుర్తించిన ఆ టెక్కీ.. పోలీసులను ఆశ్రయించారు. విజయవాడకు చెందిన శేఖర్ అనే స్టూడెంట్‌కు.. యాప్‌లో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పబ్ వరకు వెళ్లింది. ఒకరోజు పబ్‌కు తీసుకెళ్లి.. అన్నీ ఖరీదైన వాటిని ఆర్డర్ చేసింది సదరు యువతి. రూ.20. నుంచి రూ.30 వేల వరకు శేఖర్‌తో ఖర్చుచేయించింది. అయితే.. అప్పటికే ఆ పబ్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకున్న యువతి.. కమిషన్ తీసుకుందని.. శేఖర్‌కు తెలిసింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# చలో సిద్దేశ్వరం...

## ఈనెల 31న సంగమేశ్వరంలో జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి . రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ పిలుపు

మైదుకూరు

చలో సిద్దేశ్వరం లో భాగంగా ఈనెల 31వ తేదీన కర్నూలు జిల్లా సంగమేశ్వరం దగ్గర జరిగే రైతు ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రొద్దుటూరు వచ్చిన ఆయన చలో సిద్దేశ్వరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని రైతు సోదరులందరితోపాటు ,ముఖ్యంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం రైతు సోదరులకు ,రైతు శ్రేయోభిలాషులకు ,రైతు సేవా సమితి కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ సమితి కలిసి ఈరోజు వినతి చేయడం ఏమంటే అన్ని రంగాల్లో వెనుకబడిన రాయలసీమకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల శాఖల ద్వారా నిధులు కేటాయించి పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు ,నగరి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వాటిని పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల కింద ఉండే ఆయకట్టు రైతులందరికీ సాగునీటి అందజేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలు పట్టణంలో ఏర్పాటు చేయాలి. జాతీయస్థాయిలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్ర స్థాయి విద్య ,వైద్య కళాశాలలను రాయలసీమ జిల్లాలలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైసీపీలో నెంబర్ 2 చర్చ

గుంటూరు, మే 21,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి ఉత్కంఠభరితంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరెస్ట్ అవుతారనే వార్తలు సోషల్ మీడియాలో కోడై కూస్తున్నాయి. టీడీపీ అనుకూల మీడియా ఈ అంశంపై డేట్, టైం ఫిక్స్ చేసి ఊహాగానాలను రేకెత్తిస్తోంది. లిక్కర్ స్కామ్‌తో జగన్ అరెస్ట్ అనివార్యమని కొన్ని మీడియా సంస్థలు జోస్యం చెబుతున్నాయి. సోషల్ మీడియాలో వైఎస్ జగన్ అరెస్ట్ గురించిన చర్చలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కొందరు టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు 2023 సెప్టెంబర్‌లో అరెస్టైన సంఘటనతో జగన్ అరెస్ట్‌ను పోల్చుతూ, బెంగళూరులో జగన్‌ను అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో గంటలపాటు తిప్పి తీసుకొస్తారని ప్రచారం చేస్తున్నారు. ఈ వార్తలు రాజకీయ కక్షసాధింపు చర్యలా, లేక నిజమైన చట్టపరమైన విచారణలా అనే సందేహాలను రేకెత్తిస్తున్నాయి. లిక్కర్ స్కామ్‌తో జగన్‌ను ముడిపెట్టే ప్రయత్నాలు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత తీవ్రమయ్యాయి. అయితే, ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం అనేది చట్టపరంగా, రాజకీయంగా సునిశితమైన విషయం. ఇది రాష్ట్రంలో పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనాలను సృష్టించే అవకాశం ఉంది. అందుకే ఈ విషయాన్ని అధికార పక్షం జాగ్రత్తగా నిర్వహిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వైఎస్ జగన్‌కు అరెస్ట్ అనుభవం కొత్త కాదు. 2012లో అక్రమ ఆస్తుల కేసులో ఆయన 16 నెలల పాటు జైలు శిక్షను అనుభవించారు. ఈ అనుభవం ఆయనను రాజకీయంగా మరింత బలోపేతం చేసిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత అరెస్ట్ సమయంలో కూడా వైసీపీ క్యాడర్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టి, జగన్‌కు సానుభూతి సేకరించింది. ఈ నేపథ్యంలో, జగన్ ఇప్పుడు కూడా ఏ రాజకీయ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన సన్నిహితులు అంటున్నారు. అరెస్ట్ ఊహాగానాల నడుమ, జగన్ తన దృష్టిని పార్టీ సంస్థాగత నిర్మాణంపై కేంద్రీకరిస్తున్నారు. తాడేపల్లిలో ఇటీవల జరిగిన సమావేశాల్లో ఆయన పార్టీ నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "మీరే పార్టీ యజమానులు, స్వయంగా నిర్ణయాలు తీసుకోండి" అని జిల్లా అధ్యక్షులకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఈ వ్యూహంలో భాగంగా..జిల్లా స్థాయిలో అధికారం వికేంద్రీకరణ: 26 జిల్లాల్లోని వైసీపీ నాయకులకు స్థానిక స్థాయిలో కార్యక్రమాలు, నిరసనలు, ఆందోళనలు స్వతంత్రంగా నిర్వహించే అధికారం కల్పించారు. జగన్ అరెస్ట్ జరిగితే, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ క్యాడర్ సమన్వయంతో ఆందోళనలు చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేశారు. సంస్థాగత నిర్మాణం: 36 మంది పీసీసీ సభ్యులు, 10 మంది రీజనల్ కో?ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో పాటు అసెంబ్లీ, మండల, గ్రామ స్థాయిలో కమిటీల నియామకం జరుగుతోంది. ఈ బలమైన నిర్మాణం ద్వారా ఏ రాజకీయ సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు వైసీపీ సిద్ధమవుతోంది. ఈ చర్యలు జగన్‌కు అరెస్ట్ ఊహాగానాలు రాజకీయంగా ప్రతికూలంగా మారకుండా, పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేసే దిశగా ఉన్నాయి.


రాజకీయ కక్షసాధింపు ఆరోపణలు..

వైసీపీ నాయకులు ఈ అరెస్ట్ ఊహాగానాలను టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలుగా అభివర్ణిస్తున్నారు. గతంలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై పెట్టిన కేసులు, అరెస్ట్‌లను ఉదాహరణగా చూపుతూ, అధికార పక్షం ప్రతీకార రాజకీయాలకు దిగిందని ఆరోపిస్తున్నారు. జగన్ కూడా పోలీసు అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తూ, "తప్పు చేసిన వారిని సప్తసముద్రాల అవతల ఉన్నా వదలను'' అని గట్టిగా స్పందించారు. వైఎస్ జగన్ అరెస్ట్ ఊహాగానాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఇవి నిజమైన చట్టపరమైన చర్యలా, లేక రాజకీయ కుట్రలా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అయితే, జగన్ తన గత అనుభవాల నుంచి నేర్చుకుని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, ఏ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీ క్యాడర్‌కు స్వేచ్ఛనిచ్చి, జిల్లా స్థాయి నాయకులను సన్నద్ధం చేస్తూ, రాజకీయంగా బలమైన పునాది వేస్తున్నారు. ఈ రాజకీయ నాటకం ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

# నేడు భారత పునరుజ్జీవన పితామహుడైన రాజా రామ్మోహన్ రాయ్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఈయనొక సుప్రసిద్ధ భారతీయ సంఘ సంస్కర్త, రాయ్ రాధానగర్, బెంగాల్ లో మే 22, 1772 లో జన్మించాడు. కుటుంబంలో మతపరమైన వైవిధ్యం ఉంది. తండ్రి రమాకాంత్ ఒక వైష్ణవుడు కాగా, తల్లి తరిణి శాక్తమతానికు చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసించాడు. 1828లో బ్రహ్మ సమాజంను స్థాపించారు. ఆ కాలంలో బ్రహ్మణేతరులతో కలిసి భోజనం చేశారు. ఉపనిషత్తుల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరించి, మనవ సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యంపై చైతన్యం కలిగించారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహగమనాన్ని నిషేధించారు.బ్రహ్మ సమాజ స్థాపకుడైన రాజా రామ్మోహన్ రాయ్ 1772లో బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లా రాధానగర్‌లో జన్మించారు. 1815లో ఆత్మీయసభ అనే సంస్థను స్థాపించారు. భగవంతుడు ఒక్కడే అన్న సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమే దీని ఉద్దేశం.హిందూ మతంలోని అనేక దురాచారాలను



రూపుమాపడానికి, సంస్కరించడానికి 1828లో రామ్మోహన్ రాయ్ బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు. భారతీయ సామాజిక, మత సంస్కరణోద్యమానికి ఇది వెన్నుదన్నుగా నిలిచింది. ఆధునిక విద్యావ్యాప్తి, స్త్రీ జనోద్ధరణ కోసం విశేషంగా కృషి చేశారు. బహు భార్యత్వం, సతీసహగమనం లాంటి దురాచారాలను ఖండించారు. ఆయన కృషి ఫలితంగానే అప్పటి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ 1829లో రెగ్యులేషన్ చీఎఎ ద్వారా సతీ సహగమనం చట్టవిరుద్ధమని ప్రకటించాడు. బాల్య వివాహాలు, కులవ్యవస్థలోని లోపాలపై పోరాడారు. అంటరానితనాన్ని అప్రజాస్వామ్యం, అమానుషమని పేర్కొన్నారు. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు. స్త్రీ, పురుషులకు సమాన హక్కులుండాలని ఆయన గట్టిగా కోరారు.దేవుడికి, ప్రజలకు మధ్యవర్తులుగా ప్రత్యేక సౌకర్యాలు పొందుతున్న పురోహితుల తరగతిని రాజా రామ్మోహన్ రాయ్ నిరసించారు. రంగు, జాతి, కులాలకు అతీతంగా మానవులందర్నీ ఏకం చేయడానికి ఆయన కృషి చేశారు. కానీ బ్రిటిష్ పాలన పట్ల మాత్రం కొంత సానుకూల వైఖరితో ఉండేవారు. బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన సాంఘిక సంస్కరణలు, ఆధునిక విద్యా సంస్థల ఏర్పాటును ప్రశంసించారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వం పత్రికల స్వాతంత్ర్యంపై పరిమితులు విధించడాన్ని, భారతీయులను ఉన్నత పదవులకు దూరంగా ఉంచడాన్ని వ్యతిరేకించారు. కలకత్తాలో హిందూ కళాశాల స్థాపనకు ప్రయత్నించారు.రామ్మోహన్ రాయ్‌కు 'రాజా' అనే బిరుదును ఇచ్చిన మొగల్ చక్రవర్తి రెండో అక్బర్ కోరిక మేరకు రాయ్ 1830లో ఇంగ్లండ్ రాజైన నాలుగో విలియం ఆస్థానానికి వెళ్లాడు. బ్రిటిష్‌వారు ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రామ్మోహన్ రాయ్ ద్వారా మొగలు చక్రవర్తి కోరాడు. అక్కడ మూడు సంవత్సరాలు గడిపిన రాయ్ 1833, సెప్టెంబరు 27న బ్రిస్టల్ నగరంలో మృతి చెందారు. ఇతనికి రాజా (మొగలు చక్రవర్తి 2వ అక్బర్ ఇచ్చాడు), ఆధునిక భారత దేశ పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనమునకు పితామహుడు, ఆధినిక భారత నిర్మాత అనే బిరుదులు ఉన్నాయి.

## ఖరీఫ్ సంసిద్ధతపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో వ్యవసాయ మంత్రి సమీక్ష

అమరావతి, మే 21:

ఖరీఫ్ సంసిద్ధతపై వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నత స్థాయి అధికారులతో పాటు అన్ని జిల్లాల అధికారులతో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధకం మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర సచివాలయం నుండి సమీక్ష నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ పంట సాగు విషయంలో రైతులు ఎటు వంటి ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ మాత్రం అవకాశం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసే విషయంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారులు వరకూ ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటును సాదించాలనే లక్ష్యంతో అధికారులు అంతా సమ్మైఖ్యంగా కృషి చేయాలన్ని ఆదేశించారు.

చట్రేసబిలిటీ, సర్టిఫికేషన్, వాల్యూమ్ అండ్ మార్కెటింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

చఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని, సాంప్రదాయ పంటల సాగును క్రమంగా తగ్గిస్తూ ఉద్యానమన పంటల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి

# కోడెల శివరామ్ ఫ్యూచర్...?

గుంటూరు, మే 21,

దివంగత మాజీ మంత్రి... నవ్యాంధ్రప్రదేశ్ తొలిస్పీకర్ కోడెల శివప్రసాద్ మరణించినా రాజకీయంగా ఆయన సమైక్యాంధ్రప్రదేశ్‌లోనే తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన కుటుంబ రాజకీయ ప్రస్థానంతో ఆయనతోనే దాదావు ముగిసిపోయినట్టుగానే కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి కోడెల శివప్రసాద్ ఓడిపోయారు. ఆయన మరణాంతరం ఆయన వారసుడు శివరాం సత్తెనపల్లి ఇన్‌చార్జ్ పగ్గాల కోసం చేయని ప్రయ్నతం అంటూ లేదు. శివరాం ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబు సత్తెనపల్లి ఇన్‌చార్జ్ పగ్గాలు నాన్చుతూ వచ్చి ఎన్నికల గత ఏడాది బీజేపీ నుంచి పసుపు కుండువా కప్పుకున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు ఇచ్చారు. శివరాం గగ్గోలు పెట్టినా చంద్రబాబు, చినబాబు లోకేష్ ఇద్దరూ లైట్ తీసే?కున్నారు. అటు నరసారావుపేట వైపు కన్నేద్దామనుకుంటే అక్కడ బీసీ కోటాలో అరవిందబాబు కాచుకుని ఉన్నారు. అప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కమ్మ కోటాలో నేతలు లెక్కకు మిక్కిలిగా నియోజకవర్గాలు ఆక్రమించేసుకుని ఉన్నారు. వీరి మధ్యలో కోడెల శివరాం గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఆలపాటి రాజా లాంటి నేతకే సీటు లేదు. అటు కొమ్మలపాటి కూడా సీటు త్యాగం చేశారు. అయితే వీరికి ఏదోలా న్యాయం జరిగినట్టే. ఆలపాటిని ఎమ్మెల్సీని చేసేశారు. కొమ్మలపాటి పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. రేపోమాపో చంద్రబాబు బహిరంగ హామీ మేరకు ఆయన కూడా ఎమ్మెల్సీ అవుతారు. ఇప్పటికే ఉన్న ఇద్దరు ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు.. కమ్మ ఎమ్మెల్సీలకు తోడు కొత్తగా నామినేటెడ్ పదవులు వచ్చిన రాయపాటి శైలజ అటు ఒక కేంద్ర మంత్రిగా పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రిగా జిల్లాలో కోటాలో నారా లోకేష్ ఉ ండగా.. ఎంత కోడెల కొడుకు అయినా... కమ్మ అయినా శివరాంను ఎవరు ? పట్టించుకుంట?రు ? ఎందుకు దగ్గరకు తీసుకుంటారు ? శివరాం వల్ల పార్టీకి ఎంత మైలేజ్ అన్న లెక్కలేసుకోకుండా చంద్రబాబు, లోకేష్ ఉంటారా ? ఖచ్చితంగా ఆ లెక్క తీస్తే ఆన్సర్ ఏంటో ఆ తండ్రి కొడుకులకే బాగా తెలుసు. కోడెల వారసుడు అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో పొలిటికల్ గా ఆడడానికి శివరాంకు



గ్రౌండ్ అంటూ లేదు. సత్తెనపల్లిలో కన్నా కాచుకుని ఉన్నారు. ఆయన తర్వాత ఆయన వారసులు అక్కడ బలంగా పాతుకుపోవడానికి సిద్ధంగా ఉన్నారు. కన్నాను కాదనుకున్నా చాలా మంది టీడీపీ కీలక నేతల కన్ను సత్తెనపల్లిమీాదే ఉంది. నరసారావుపేట జనాలు కోడెల ఫ్యామిలీని ఎప్పుడో 2004 ఎన్నికల్లోనూ కాదనుకున్నారు. పైగా మొన్న కూటమి వేవ్‌లో బీసీ కోటాలో అరవింద బాబు నెగ్గారే తప్పా.. అక్కడ టీడీపీ పట్టుకోసమే ఆపసోపాలు పడుతోంది. మొన్న వచ్చిన గెలుపుకూడా ఇరవై ఏళ్ల తర్వాత వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే ఏడాది అవుతోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మహామహులైన వారికి చంద్రబాబు హామీలు ఇచ్చిన వారికి పదవులు వస్తాయా ? రావా ? అన్న సస్పెన్స్ ఉంది. శివరాం నిన్నమొన్నటి వరకు అధిష్టానాన్ని కలవడానికే ఇబ్బందులు పడ్డారు. మరి ఇప్పుడున్న పరిస్థితుల్లో శివరాంకు ప్రభుత్వ పరంగా ఏ నామినేటెడ్ పదవి అయినా వస్తుందా ? అంటే ఆన్సర్ కష్టమే అని చెప్పాలి. ఏదేమైనా శివరాం 2029 పొలిటికల్ ఆశలు కూడా కనుచూపుమేరలో కనపడడం లేదు.

# రామారావు పేట ఓపెన్ కాస్ట్ సమీపంలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

## మట్టిని అమ్ముకుంటూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న దళారులు


## ప్రభుత్వ ఆదాయానికి గండి.. పట్టించుకోని అధికారులు

జైపూర్ జైపూర్ మండలం రామారావు పేట గ్రామంలో ఓపెన్ కాస్ట్ సమీపంలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు మట్టిని అమ్ముకుంటూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు దళారులు. మంచిర్యాల జిల్లాలోని పలు గ్రామాలకు తరలించడమే కాకుండా జైపూర్ మండల పరిధిలో వెంచర్లకు అధిక ధరలకు అమ్ముతున్నారు ఎవరికి అనిపించకుండా ఉన్న ప్రాంతం అవడంతో మట్టి దళారులు రెచ్చిపోతున్నారు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ భారీ లోతుతో రెండు నుండి మూడు మీటర్ల వరకు జెసిబి సహాయంతో మట్టిని తవ్వుతూ లారీలలో తరలిస్తున్నారు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు వెంచర్ల యజమానులతో బేరం కుదుర్చుకొని ఒక ట్రిప్పుకు 3000 రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు అమ్ముచున్నారు గతంలో కూడా వందల ఎకరాలలో తవ్వకాలు చేపట్టారు అదేవిధంగా జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి మట్టి అనగానే రామారావు పేట గ్రామం గుర్తు వచ్చేలా వ్యవహరిస్తున్నారు గ్రామాలలో ఉండే చెరువులు మరియు కుంటలు లాగా తవుచున్నారు ప్రభుత్వ అధికారులు మరియు మైనింగ్ అధికారులు ఇచ్చే క్యూ మీటర్లు కొంత అయితే తవ్వకాలు వేల క్యూ మీటర్లు ఉంటున్నాయి ఈ విధంగా మట్టి దందా జరుగుతున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా ఉ ండడం వలన ప్రజలలో పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి ఇప్పటికైనా దానిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు

# నేడు వైశాఖ బహుళ దశమి హనుమాన్ పెద్ద జయంతి.

# -హిందువులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. అంజన అనే ఆడ వానరం మరియు కేసరి అనే పురుష వానరం యొక్క కుమారునిగా జన్మించాడు ఆంజనేయుడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించబడింది. ఆమె బాల్యంలో , కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసుకుంటున్న వానరాన్ని చూసి , ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా , చిన్నపిల్ల అయిన అంజన వానరం పైన పండ్లు విసిరింది.హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన వానరం రూపంలో ఉన్న ముని నిజరూపం ధరించి , కోపంతో అంజనను , ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు వానరంగా మారమని శాపం ఇచ్చాడు. అంజన తను చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది. ఆ ముని శాంతించి ఆమె వానర రూపంలో ఉన్నా , ఆమెను ఎవరైతే ఇష్టపడతారో వారినే వివాహం చేసుకొని శివుని అవతారమైన శిశువుకు జన్మ ఇచ్చినప్పుడు ఆమెకు శాప విమోచనం అవుతుందని వరమిచ్చాడు.అందువలన శాపవిమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది. ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన మరుక్షణం ఆమె వానర రూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం 'కేసరి' అని , వానరములకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన వానర ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్ఛానుసారం వానరం మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది. అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన , ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివుడు ఆమె అభ్యర్థనను ఆమోదించాడు. ఆమె వానర ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని , కేసరినందనుడని , వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమ చాలా శక్తివంతమైనవాడు. అతను , తన తండ్రిఅయిన కేసరి , తల్లి , అప్సర అంజన యొక్క శక్తి , వాయువేగం గలవాడు. హనుమ జననం వలన అంజన శావవివోచనం పొందింది.భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాబలుడు , బుద్ధిశాలి , కపిశ్రేష్టుడు , సర్వశాస్త్ర పారంగతుడు , స్వామిభక్తి పరాయణుడు , రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం , రామాయణం , పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉంది. హనుమ , ఏడుగురు చిరంజీవు లలో ఒకడు. శ్రీరాముడికి ప్రచండమైన భక్తుడు. అతను లంక రాజు రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమ కథ , మన జన్మ యొక్క రహస్యం , శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది. జన్మతః బలసంపన్నుడు అయిన ఆంజనేయుడు ఒకమారు ఉదయించుచున్న సూర్యబింబమును చూచి పండు అనుకొని తినుటకు ఆకాశమునకెగిరెను. అప్పుడు జరిగిన ఘటనలలో ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ బాలుని దవడ (హనుమ) పై కొట్టెను. అలా కొట్టడం వల్ల ఆ బాలుని దవడకు చొట్ట పడినది. చొట్ట పడిన దవడ కలిగిన వాడవడం చేత హనుమంతుడనే పేరు వచ్చింది. తన కొడుకు దెబ్బ తిన్నందుకు ఆగ్రహించి , వాయుదేవుడు వీచటం మానివేశాడు. అపుడు బ్రహ్మాది దేవతలు హనుమంతున కనేక వరాలిచ్చి వాయుదేవుని శాంతింప జేశారు. ఆంజనేయస్వామి అవతారాలు తొమ్మిది: హనుమంతుడు కూడా దుష్టశిక్షణ , శిష్టరక్షణ కోసం అవతారాలు ఎత్తాడు. అవి




తొమ్మిది. హనుమన్నవావతారాలంటారు. పరాశర సంహితలో పరాశర మహర్షి వాటిని వివరించడం జరిగింది. 1. ప్రసన్నాంజనేయస్వామి. 2. వీరాంజనేయస్వామి. 3. వింశతిభుజాంజనేయ స్వామి. 4. పంచముఖాంజనేయ స్వామి. 5. అష్టాదశ భుజాంజనేయస్వామి. 6. సువర్చలాంజనేయ స్వామి. 7. చతుర్భుజాంజనేయ స్వామి. 8. ద్వాత్రింశాద్భుజాంజనేయస్వామి. 9. వానరాకార ఆంజనేయస్వామి. దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయి. ఆయన అష్టసిద్ధులు: 1. అణిమాసిద్ధి : శరీర పరిమాణం ఆవగింజంత చిన్నదిగా చేసుకోగల శక్తి. 2. మహిమాసిద్ధి : శరీర పరిమాణం పర్వతమంత పెంచుకోగల శక్తి. 3. లఘిమాసిద్ధి : శరీరం బరువును నువ్వుగింజ కన్నా తక్కువ బరువుగా చేసే శక్తి. 4. గరిమ : శరీరం బరువును పర్వతమంత బరువు పెరిగేలా చేసే శక్తి. 5. ప్రాప్తిసిద్ధి : ఎక్కడికైనా ప్రయాణించగల శక్తి.. దేనినైనా పొందగలిగే శక్తి. 6. పరకామ్యసిద్ధి : ఎవరూ తగ్గించలేని ఆత్మబలాన్ని కలిగిఉండే శక్తి . 7. వశిత్వసిద్ధి : అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని కలిగిఉండే శక్తి. 8. ఈశిత్వసిద్ధి : దేనినైనా సృష్టించగల మరియు దేనినైనా నాశనం చేయగల శక్తి. శ్రీ హనుమంతునికి ప్రదక్షిణాలు ఎలా చేయాలి ?హనుమంతునకు ప్రదక్షిణములు ఇష్టం. ఏ దేవాలయానికి వెళ్ళినా మూడు ప్రదక్షిణాలు చెస్తాం. కాని హనుమంతుని ఆలయానికి వెళ్లినప్పుడు ఐదు ప్రదక్షిణాలు చేయాలి. 'ప్రదక్షిణ నమస్కారాన్ సాష్టాంగాన్ పంచ సంఖ్యాయా' అని ఆర్ష వాక్యం. మామూలుగా ప్రదక్షిణాలు చేసేటప్పుడు కూడా ప్రదక్షిణ శ్లోకాలు చదువు కోవాలి. సకల రోగ , భూతప్రేత పిశాచాది భాధలు తొలగుటకు , అభిష్టసిద్ధికి ప్రదక్షిణాలు సుప్రసిద్ధాలు. ప్రదక్షిణాలు చేసి సంతానం పొందిన వారెందరో ఉన్నారు. కాబట్టి భక్తులను ఏ బాధలో ఉన్నా ప్రదక్షిణాలకు ప్రోత్సహించండి. నియమాలు పాటించటం ముఖ్యం. రోజు ఒకే మారు 108 లేదా 54 అదీ చేయలేనివారు 27 పర్యాయాలు చేయాలి. పుష్పములు. వక్కలు , పసుపుకొమ్మలు వంటి వాటిని లెక్కించడానికి వాడటం మంచిది. ప్రదక్షిణాలు చేస్తూ చదవాల్సిన ధ్యానం. 'శ్రీహనుమన్ జయ హనుమాన్ జయ జయ హనుమాన్' హరిమర్కటమర్కటాయనమః శ్లో॥ ఆంజనేయం మహావీరం – బ్రహ్మవిష్ణు శివాత్మకం తరుణార్క ప్రభంశాంతం – రామదూతం నమామ్యహం శ్లో॥ మర్కటే శ మహ్వా త్సాహ – సర్వశోక వినాశన శత్రూన్సంహర మాం రక్ష – శ్రియం దాపయ మే ప్రభో॥ అని చదువు కొంటూ ప్రదక్షిణాలు చేయాలి. కోరిక మేరకు మండలం , అర్ధ మండలం కాని ప్రదక్షిణాలు చేసి చివరిలో స్వామికి విశేషార్చన జరిపించి ''యాకృత్తె రేభి: ప్రదక్షిణై। శ్రీ సువర్చలా సమేత హనుమాన్ సుప్రిత స్సుప్రసన్నో వరదో భూత్వా మమ అభిష్ట సిద్దం దదాతు'' అని జలాన్ని అక్షతలతో వదలి పెట్టాలి. ప్రదక్షిణ కాలంలో బ్రహ్మచర్యం , శిరస్సు మీదనుండి స్నానము , నేలమీద పడక , సాత్వికాహారం వంటి నియమాలు పాటించాలి.

ఆచరణ: భక్తులకు ఏ బాధలు కలిగినా నియమాలు చెప్పివారు ప్రదక్షిణాలు చేయునట్లు ప్రోత్సహించి వారి బాధలు స్వామిద్వారా తోలగునట్లు చేయాలి. హనుమత్ ప్రదక్షిణ ధ్యానం శీలాఫలకంపై చెక్కించి ఆలయాన అతికించాలి. మామూలుగా ఐదు ప్రదక్షిణాలు చేయమని భక్తులకు తెలపాలి.

అభిషేకం: పరమ వైష్ణవ శిఖామణి అయిన హనుమంతుడు రుద్రాంశ సంభూతుడు కాబట్టి ఆయనకు అభిషేకం ఇష్టం. అందులోనూ మన్యు సూక్త అభిషేకిస్తే పరమానంద భరితుడు అవుతాడు , కోరికల్ని తీరుస్తాడు. స్వామి పుట్టిన నక్షత్రం పూర్వభాద్ర రోజు తప్పకుండా చేయాలి. వారం వారం , నిత్యమూ చేయగలగటం మరీ మంచిది.

ఆచరణ : మన్యుసూక్తం నేర్చుకొని భక్తులకు దాని విలువ తెలిపి ప్రతి పర్వదినానా దాతల ద్వారా అభిషేకం జరిపింపజేయాలి.

మంగళ వార సేవ:

మంగళవారంనాడు హనుమంతునకు శరీరంపై సింధూరం పూయటం మంచిది. శరీరమంతా సింధూరం కుదరనివారు మూతికయినా తప్పక పూయాలి. సింధూరార్చన చేయటం , అరటి పండ్లు నివెదించటం చేయాలి. అందుకు కారణమైన విశేషగాథ ఉంది.

శనివార సేవ : హనుమంతుడు శనివారం జన్మించాడు. కాబట్టి ఆయనకు శనివారం ఇష్టమైనది. నాడు యథాశక్తి విశేషార్చన , సహస్రనామాదికం చేయాలి. భక్తులచే అప్పాలు , వడ మాల వంటివి ప్రోత్సహించి చేయించి స్వామికి సంతృప్తి కలిగించాలి.

పంచ సంఖ్య: హనుమంతుడు పంచ (ఐదు) సంఖ్య ఇష్టం కాబట్టి చేసే ప్రదక్షిణాలు , నమస్కారాలు ఐదు చేయాలి. అరటి పండ్లు వంటివి ఏవయినా ఐదు సంఖ్యలలో సమర్పించుట స్వామికి ప్రీతికరం. హనుమ జన్మ తిథి: ?

# నారాయణపూర్ లో భారీ ఎన్ కౌంటర్

నారాయణపూర్

నారాయణపూర్లో మరో భారీ ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. పోలీసుల కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. నారాయణపూర్ మాడ్ ప్రాంతంలో బుధవారం ఉ దయం నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత నంబళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు మృతిచెందినట్టు అనుమానం.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

హయత్ నగర్

హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న డీసీఎం కారు వేగంగా ఢీకొట్టింది. ఘటనలో ముగ్గురు అక్కడికకక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా వుండడంతో హాస్పిటల్ కు తరలించారు.

కారు లో ఇరుకుపోయిన పోలీసులు మృతదేహాలను గడ్డపార సహాయంతో బయటికి తీసారు. మృతులు అదే గ్రామానికి చెందిన యువకులు కావడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి

## రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలు

మెదక్ మే 21,

తూప్రాన్ మండలం యావపూర్ వద్ద తూప్రాన్-గజ్వేల్ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలు అయ్యాయి. తాపీ మేస్త్రీలతో వెళ్తున్న కారును బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్, శివ, సురేష్, ప్రవీణ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు.

## కంటైనర్ ను ఢీకొన్న బస్సు? ప్రయాణికులకు గాయాలు

యాదాద్రి మే 21,

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో.. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. చౌటుప్పల్ మండలం, బోర్రెలగూడెం సమీపంలో.. ముందు వెళుతున్న భారీ కంటైనర్ ని.. వెనకనుంచి వచ్చిన ప్రైవేట్ వోల్వో బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వోల్వో బస్సు డ్రైవర్ సహా పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. దీంతో.. విజయవాడ వైపు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు.. ప్రమాదానికి కారణమైన కంటైనర్ సహా ప్రమాదానికి గురైన వోల్వో బస్సులను రోడ్డు పక్కకు తరలించే ప్రయత్నం చేస్తున్నాను.

## కరీంనగర్ లో ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ కేంద్ర మంత్రి బండి సంజయ్

ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్ధులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కేంద్ర మంత్రి బండి సంజయ్ జెండా ఊపి ప్రారంభించడం తోపాటు విద్యార్థులతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ&ఝ చేయించారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ప్రారంభం

విజయవాడ

విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇస్తున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేయనున్నారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ఓ ప్రధాని, ముఖ్యమంత్రి పాల్గొంటారు.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తాం. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.జ

## మన మధ్యనే దేశద్రోహులు... సిరాజ్, సమీర్, జ్యోతి...

హైదరాబాద్, మే 21,

ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది. ఇలాంటి 17 మంది దేశద్రోహులను గుర్తించిన పోలీసులు.. మిగిలిన వారి జాడ వెలికితీసే పనిలో పడ్డారు. అయితే కరుడు గట్టిన ఈ ద్రేశద్రోహులను.. శుద్ధపూసలని చెబుతున్నారు వారి కుటుంబ సభ్యులు.హైదరాబాద్లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో సిరాజ్, సమీర్ అనే యువకులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వారినుంచి ఉగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేలుళ్ల కుట్రపై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐసిస్ భావజాలానికి ఆకర్షితులై పేలుళ్లకు సిద్ధపడ్డారు సిరాజ్, సమీర్. తన ఉనికిని చాటుకునేలా జనసాంద్రత ఎక్కువగా ఉన్నచోట భారీ పేలుళ్లకు కుట్ర చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. అయితే ఇంత జరుగుతున్నా కూడా తన తమ్ముడు అమాయకుడని చెబుతోంది సమీర్ సోదరి ఆలియా. అతడికి లిఫ్ట్ను రిఫేర్ చేయడంతో తప్ప మరో విషయం తెలియదని వాపోతోంది.మరోవైపు వీడియోల మాటున విదేశీ గూఢచర్యం చేస్తూ పట్టుబడింది జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్. పాక్ ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకుని దేశ రహస్యాలను అమ్మేసింది. ఈమె కేసును విచారించే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెహల్గామ్ ఘటన వెనుక కూడా ఈమె హస్తం ఉందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. మిలియన్ల కొద్దీ వ్యూస్తో సబ్ స్క్రైబర్స్నే కాదు పుట్టిన నేలనూ, కన్నవారినీ అడ్డంగా, నిలువునా మోసం చేసింది ఈ దేశద్రోహి. అయితే ఇంత చేసినా తన కుమార్తెపై ఇసుమంతైనా అనుమానం రాలేదంటున్నాడు ఆమె తండ్రి హరీష్. ఆమె ఢిల్లీ వెళ్లి వస్తున్నట్టు తనకు తెలుసు తప్ప.. పాకిస్తాన్కు వెళ్లిన విషయమే తనకు తెలియదంటున్నాడు.జ్యోతి, సమీర్, సిరాజ్లే కాదు నిత్యం మనతోనూ ఉండి మనపైనే కుట్రలు చేస్తున్నారు అనేక మంది దేశద్రోహులు. మన మధ్యనే మన చుట్టూ ఉంటూ.. నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు ఉంటున్నారు. అయితే అదను చూసి దేశంపై దాడికి దిగుతున్నారు. ఇదే క్రమంలో సైబర్ టెర్రరిస్ట్గా మారిన జాసిమ్ అన్సారీ అనే వ్యక్తిని గుజరాజ్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యాంటీ ఇండియా గ్రూపులో చేరి ప్రభుత్వ వెబ్సైట్లపై సైబర్ దాడులు చేశాడు ఈ దేశద్రోహి. ప్రస్తుతం ఇలాంటి ద్రోహుల జాడ కనిపెట్టే పనిలో పడ్డాయి భద్రతా దళాలు. శత్రుదేశంతో చేతులు కలిపి దేశంలో కుట్రలు చేస్తున్న ఇలాంటివారిని వలవేసి పట్టుకుంటున్నారు.

## సీబీఐకు చుక్కలు చూపిస్తున్న జీవన్ లాల్

హైదరాబాద్, మే 21,

చరిత్రలో తొలిసారిగా సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అసలు తీయు లాగినా కూడా డొంక కదలకపోవడంతో విస్తు పోతున్నారు. ఈడీ అధికారులతో ఎన్నో ఆర్థిక అక్రమాలకు సంబంధించిన కేసులను చేదించిన చరిత్ర సీబీఐకి ఉంది. కానీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ కు సంబంధించిన అధికారి జీవన్ లాల్ విషయంలో మాత్రం సిబిఐ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆర్థిక అక్రమాలకు.. అవకతవకలకు.. లంచాలకు అలవాటు పడిన ఆయన.. ఇష్టానుసారంగా వ్యవహరించాడు. అడ్డగోలుగా సంపాదించి.. కోట్లకు పడగలెత్తాడు. అయితే ఇటీవల 70 లక్షల లంచానికి సంబంధించిన కేసులో సిబిఐ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన ఆయన.. ఇప్పుడు జైల్లో ఉన్నప్పటికీ కూడా.. సిబిఐ అధికారులకు చుక్కలు చూపిస్తున్నాడు.వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ తనయుడిగా జీవన్ లాల్ అప్పటి అధికార పార్టీలో తెర వెనుక చక్రం తిప్పాడు. ఆయన ఏకంగా తెలంగాణ ఆదాయపు పన్ను శాఖలో కీలక పోస్టింగ్ సంపాదించాడు. ఆ తర్వాత ఇక్కడ పెద్ద పెద్ద కంపెనీలకు మేళ్ళు చేకూర్చాడు. దానికి ప్రతిగా భారీగా లంచాలు వసూలు చేశాడు. సాధారణంగా లంచాలను పరోక్షంగా అధికారులు వసూలు చేస్తుంటారు. కానీ జీవన్ లాల్ స్టైల్ మాత్రం దానికి పూర్తి విభిన్నం. లంచాల కోసం అతడు ఏకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అంతేకాదు లంచాలను వసూలు చేస్తూ.. వాటిని తన బినామీ ల పేరు మీద నమోదు చేసేవాడు. షాపూర్జీ పల్లోంజీ గ్రూపునకు సంబంధించిన ఫైల్ క్లియరెన్స్ విషయంలో 70 లక్షల లంచాన్ని జీవన్ లాల్ డిమాండ్ చేశాడు. చివరికి ఆ వ్యవహారం కాస్త సిబిఐ దాకా వెళ్ళింది. దీంతో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టి జీవన్ లాల్ ను అదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత అతని వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటే సిబిఐ అధికారులకు మైండ్ పోయినంత పని అయింది. చివరికి అతడు వసూలు చేసిన లంచాలు.. రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులు.. ఇతర వ్యవహారాలు చూసి అధికారులకు దిమ్మ తిరిగిపోయింది. అయితే ఇదంతా ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా అంతకుమించి అనే రేంజ్ లో ఉందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.. సాధారణంగా అధికారులు లంచాలు వసూలు చేస్తే.. వాటిని పరోక్షంగా వసూలు చేస్తుంటారు. జీవన్ లాల్ మాత్రం వసూలు చేసిన లంచాలను స్థిరాస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించాడు. పైగా వాటిని తన బినామీ ల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. ఇంకా కొన్ని ఆస్తులునైతే తన భార్య తరఫున బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని.. ఒరిజినల్ డాక్యుమెంట్స్ తన వద్ద పెట్టుకున్నాడు. అనధికారికంగా తెలిసిన సమాచారం ప్రకారం జీవన్ లాల్ ఆస్తులు వందల కోట్లల్లో ఉంటాయని తెలుస్తోంది. హైదరాబాద్ మాత్రమే కాకుండా.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం.. ఇతర ప్రాంతాలలో అతడికి భారీగా ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. లంచాలకు సంబంధించిన కేసులో ఒక అధికారిని అదుపులోకి తీసుకోవడం సిబిఐ చరిత్రలో తొలిసారి. అయితే లంచాల వ్యవహారంలో జీవన్ లాల్ మాత్రమే ఉన్నాడా.. ఇంకా ఎవరైనా ఉన్నారా.. అనే కోణంలో సిబిఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారత్ కు తలనొప్పగా మారిన త్రీ బ్రదర్స్

న్యూఢిల్లీ, మే 21,

పాకిస్తాన్, టర్కీ, అజర్బైజాన్ మధ్య ఏర్పడిన "త్రీ బ్రదర్స్ అలయన్స్" భారతదేశానికి కొత్త భద్రతా ముప్పుగా ఆవిర్భవించింది. ఈ మూడు దేశాలు రాజకీయ, ఆర్థిక, సైనిక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకుంటూ, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్కు మద్దతు ఇస్తూ భారత్కు సవాల్గా నిలుస్తున్నాయి. ఈ కూటమి భారతదేశ భద్రతా వ్యవస్థను పరీక్షిస్తున్న నేపథ్యంలో, భారత్ ఇరాన్, ఆర్మేనియా, సైప్రస్, గ్రీస్ వంటి దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తోంది. 2021లో అజర్బైజాన్ రాజధాని బాకులో జరిగిన సమావేశంలో పాకిస్తాన్, టర్కీ, అజర్బైజాన్ నాయకులు "త్రీ బ్రదర్స్ అలయన్స్" అనే అనధికారిక కూటమిని ఏర్పాటు చేశారు. ఈ దేశాలను ఐక్యం చేసే కీలక అంశాలు మతం(మెజారిటీ ఇస్లామిక్ దేశాలు), చారిత్రక సంబంధాలు, టర్కీ, అజర్బైజాన్ల టర్కిక్ వారసత్వం. ఈ కూటమి లక్ష్యం రాజకీయ, ఆర్థిక, సైనిక సహకారాన్ని బలోపేతం చేయడం. ఒకరి ప్రాదేశిక వివాదాలలో మరొకరికి మద్దతు ఇవ్వడం.త్రీ అలయన్స్ కూటమికి టర్కీ అధ్యక్షుడు రెసెప్ ఎర్డోగాన్ ప్రధాన శక్తిగా ఉన్నారు. ఎర్డోగాన్ టర్కీ భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని విస్తరించడానికి ఈ కూటమిని ఒక వేదికగా ఉపయోగిస్తున్నారు. 2020లో నాగోర్నో-కరబాఖ్ సంఘర్షణలో టర్కీ అజర్బైజాన్కు సైనిక మద్దతు అందించి, ఆర్మేనియాపై విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. అదేవిధంగా, పాకిస్తాన్ టర్కీ నుంచి క్రూయిజ్ మిస్సైల్స్, డ్రోన్లు, ఇతర అధునాతన సైనిక సాంకేతికతను పొందుతోంది.త్రీ బ్రదర్స్ అలయన్స్ 2021లో సైనిక విన్యాసాలను ప్రారంభించి, సైనిక సమన్వయాన్ని మెరుగుపరచుకుంది. కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ వైఖరికి టర్కీ, అజర్బైజాన్ బహిరంగంగా మద్దతు ఇస్తున్నాయి. టర్కీ ఐక్య రాజ్య సమితి వేదికలపై కాశ్మీర్ సమస్యను లేవనెత్తడం భారత్ను కలవరపరిచింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో, టర్కీ, అజర్బైజాన్ పాకిస్తాన్కు రాజకీయ మద్దతు అందించాయి. ముఖ్యంగా, టర్కీ అందించిన డ్రోన్లను పాకిస్తాన్ భారత్పై దాడులకు ఉపయోగించింది. ఇది ఈ కూటమి సైనిక సహకారం తీవ్రతను సూచిస్తుంది.త్రీ బ్రదర్స్ అలయన్స్ భారత్కు భౌగోళిక రాజకీయ సవాలుగా మారింది. ఒబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిపుణుడు కబీర్ తనేజా ప్రకారం, ఈ కూటమి భారత్కు ప్రాదేశిక స్థాయిలో సమస్యగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ముప్పు కాదని అభిప్రాయపడ్డారు. అయితే, టర్కీ సభ్యత్వం, అజర్బైజాన్తో సైనిక సహకారం, పాకిస్తాన్తో సన్నిహిత రక్షణ సంబంధాలు భారత్కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ కూటమి కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తడం, సైనిక సాంకేతికత బదిలీ, రాజకీయ మద్దతు ద్వారా భారత్పై ఒత్తిడి పెంచుతోంది. ఈ సవాలును ఎదుర్కోవడానికి భారతదేశం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇరాన్, ఆర్మేనియా, సైప్రస్, గ్రీస్ వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేస్తూ, త్రీ బ్రదర్స్ కూటమి ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. ఆర్మేనియాతో సైనిక సహకారం: అజర్బైజాన్తో దీర్ఘకాల సరిహద్దు వివాదాలున్న ఆర్మేనియాకు భారత్ సైనికసాయం అందిస్తోంది. భారత్ ఆర్మేనియాకు వెపన్ లొకేటింగ్ రాడార్లు, ఆర్టిలరీ సిస్టమ్స్, రాకెట్ లాంచర్లు, మరియు ఆస్ట్రా మిస్సైల్స్ను సరఫరా చేసింది. ఈ చర్యలు అజర్బైజాన్ను కలవరపరిచాయి. ఇరాన్తో భాగస్వామ్యం: అజర్బైజాన్తో ఉద్రిక్తతలను ఎదుర్కొంటున్న ఇరాన్తో భారత్ సంబంధాలను బలోపేతం చేస్తోంది. ఇరాన్లోని అజారీ జనాభా అజర్బైజాన్తో సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉండటం వల్ల, ఇరాన్ ఈ కూటమిపై అపనమ్మకంతో ఉంది. భారత్ ఇరాన్తో ఆర్థిక మరియు వ్యూహాత్మక సహకారాన్ని పెంచుతోంది. సైప్రస్, గ్రీస్తో సంబంధాలు: టర్కీతో ప్రాదేశిక వివాదాలున్న సైప్రస్, గ్రీస్తో భారత్ రాజకీయ, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తోంది. సైప్రస్కు భారత్ రాజకీయ మద్దతు అందించడం టర్కీని కలవరపెడుతోంది. టర్కీ, అజర్బైజాన్లు పాకిస్తాన్కు రాజకీయ మద్దతు ఇవ్వడంతో భారత్తో సంబంధాలు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలో, భారతీయ పర్యాటకులు టర్కీ, అజర్బైజాన్ టూర్ ప్యాకేజీలను రద్దు చేస్తూ, సామాజిక మాధ్యమాల్లో బహిష్కరణ పిలుపులు ఇస్తున్నారు. అదనంగా, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఒక టర్కీ విశ్వవిద్యాలయంతో ఒప్పందాన్ని రద్దు చేసింది, ఇది భారత్ యొక్క ఆచితూచిన ప్రతిస్పందనను సూచిస్తుంది.త్రీ బ్రదర్స్ అలయన్స్కు చైనా పరోక్ష మద్దతు అందిస్తున్నట్లు కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. పాకిస్తాన్తో చైనా యొక్క బలమైన ఆర్థిక సంబంధాలు (చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్), టర్కీతో పెరుగుతున్న వాణిజ్య సంబంధాలు ఈ కూటమిని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. భారత్ ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఇండో-పసిఫిక్ వ్యూహంలో యునైటెడ్ స్టేట్స్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో సహకారాన్ని పెంచే అవకాశం ఉంది. అదనంగా, భారత్ యొక్క క్వాడ్ భాగస్వామ్యం ఈ కూటమి సవాలును ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషించవచ్చు.

## కరీంనగర్ లో తాగునీటి కష్టాలు

కరీంనగర్, మే 21

ఎండతీవ్రతతోపాటు కరీంనగర్ లో ప్రజల గొంతెండిపోతున్నది. నాలుగైదేండ్లుగా లేని నీటి సమస్య మళ్లీ ఇబ్బంది పెడుతున్నది. రాంనగర్ ప్రాంతంలో వారం రోజులుగా ప్రజలు తాగునీటి కోసం తండ్లాడుతున్నారు. నాలుగురోజులపాటు నీటి సరఫరా నిలిచిపోగా ప్రస్తుతంగా రెండురోజులకోసారి 20 నిమిషాలపాటే నీటి సరఫరా జరుగుతుండడంతో ప్రజలు తాగునీటి కోసం క్యాన్లు చేత బూని రిజర్వాయర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు.హౌజింగ్ బోర్డు కాలనీ లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ నాలుగు నెలల క్రితం 24 గంటల నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించగా నేడు రో జువారి నీటి సరఫరా కూడా కష్టతరంగా మారింది. 24 గంటల నీటి సరఫరా కోసం హౌజింగ్ బోర్డు కాలనీ, గాయత్రీనగర్ ఎం పిక చేసి ఇక్కడ ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి తాగునీటి కుళాయిలకు మీటర్లను కూడా బిగించారు. అయితే అవి పనికిరాకుండా పో తున్నాయి. ఒక్క రాంనగర్, హౌజింగ్ బోర్డు కాలనీలే కాకుండా నగరంలోని హైలెవల్, లోలెవల్ జోన్లలో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది.ఎల్ఎండీ రిజర్వాయర్లో రోజు రోజుకు నీటి నిల్వలు తగ్గుముఖం పడుతుండడంతో నగరంలో నీటి సరఫరా విషయంలో ఇబ్బందులు వస్తున్నాయి. ఫిబ్రవరి వరకు ప్రతిరోజు మంచినీటి సరఫరా చేసిన అదికారులు ఈ నెల మొదటి వారం నుంచే హైలెవల్ జోన్ పరిధిలోని ఆరు డివిజన్లలో రెండు రోజులకొకసారి నీటిని అందిస్తున్నారు. ఇక వారం రోజులుగా నగరవ్యాప్తంగా రెండు రోజులకొకసారి సరఫరా చేస్తుండగా, ప్రజలు నీటి సంపులు, ట్యాంకులను వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఎన్ఎండీలో 6.74 టీఎంసీల నీరు ఉండడంతో వర్షాలు పడకుంటే ఈ మాసాంతంతోపాటు జూన్ మొ దటి వారంలో మరిన్ని కష్టాలు పడే అవకా శం ఉన్నది. ఈ పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు మరిన్ని ఇబ్బందులు వచ్చే ముప్పు కనిపిస్తున్నది.

ఫిల్టర్ బెడ్ లో 63 ఎంఎల్ డి శుద్ధి చేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ఎల్ఎండీలో 6.74 టీఎంసీల నీరు మాత్రమే ఉండడంతో రా వాటర్ తీసుకోవడానికి బూస్టర్ పంపుల ను వినియోగిస్తుండగా, 50 నుంచి 52 ఎంఎల్డీలు మాత్రమే వస్తున్నది. ఆ నీటినే ఫి ల్టర్ చేసి నగరానికి సరఫరా చేస్తున్నారు. నగరానికి మంచినీటిని అందించే ఫిల్టర్ బెడ్ లో కి సరిపడా నీరు అందడం లేదని బల్దియా ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. అ యితే ఫిల్టర్ బెడ్ కు సరిపడా నీరందకపోవడంతో హైలెవల్ జోన్లో ఒక రోజు, లో లెవల్ జోన్లో మరొక రోజు సరఫరా చేస్తున్నారు. ఎ ఫ్ఎండీలో మరింత నీటి మట్టం తగ్గితే వచ్చే రా వాటర్లో మలినాలు ఎక్కువగా ఉండే ము ప్పు ఉందని, దీనిని ఫిల్టర్, పంపింగ్ చేసేందుకుఇబ్బందులు వస్తాయని చెబుతున్నారు.నగరపాలక సంస్థ పదవీకాలం ముగియవస్తున్నందన్న హడావుడిలో కేంద్ర మంత్రిచేత 24 గంటల నీటి సరఫరా పథకాన్ని ప్రారంభింపజేశారు కానీ సరఫరాలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందింది. పనులు సంపూర్ణంగా పూర్తికాకున్నా గత పాలకులు తమ హయాంలో జరిగిందని చెప్పుకునేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు కానీ అమలుపై శ్రద్ధ వహించలేదు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలి.రాంనగర్ లో తాగునీటి సమస్యపై డీఈ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. ఈ ప్రాంతానికి 20 నిమిషాలపాటే రెండు రోజులకోసారి నీటి సరఫరా సాగుతుంది. డ్రైనేజీలో ప్రవహిస్తున్న కలుషిత నీటి కారణంగా రాంనగర్ వాసులు మున్సిపల్ మంచినీటిపైనే ఆధారపడ్డారు. అయితే సరిపడా నీటి సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సరఫరా అంతరాయాన్ని తొలగించకుంటే ప్రజాందోళన తప్పదు.

## రోడ్డు కబ్జా చేసిన సేజ్ స్కూల్ యాజమాన్యం.. కబ్జా చేసిన ప్రాంతం కూల్చివేత...

మేడ్చల్మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి సర్వే నంబర్ 26ఏ, సిపీఆర్ఐ పవర్ సంస్థ, సేజ్ స్కూల్ ప్రాంగణంలో ఆర్ఏఆర్ కాలనీకి సంబందించిన రోడ్డు కబ్జా చేసి ఆ ప్రాంతం లో నిర్మాణాలు చేపట్టారని కాలనీ వాసులు ఇటీవల హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం హైడ్రా అధికారులు చేరుకుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సిఐ. సైదులు నేతృత్వంలో జేసిబీలతో రోడ్డు అక్రమాణలను పూర్తిగా నేలమట్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా కాలనీ వాసులు రోడ్డు కబ్జాపై పోరాడుతున్నారు. చివరకు హైడ్రా ఎంట్రీ తో కాలనీ వాసులకు విముక్తి లభించింది.

## రాష్ట్రానికి అతి భారీ వర్ష సూచన.

అరేబియా సముద్రంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. బంగాళాఖాతంలో దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడును ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బుధ, గురువారాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేస్తోంది. బుధవారం డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా, పశ్చిమ గోదావరి, నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో అతి భారీ వర్షాలకు అవకాశముందని ఐఎండీ తెలిపింది.

నైరుతి' రుతుపవనాలు ఈ నెల 23 లేదా 24 నాటికి కేరళలోకి, ఈ నెల 26 నాటికి రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది రుతుపవనాలు సాధారణం (జూన్ 1) కంటే రెండు రోజులు ముందుగా మే 30న కేరళను తాకాయి. అదేరోజు తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం మీదుగా ఈశాన్య రాష్ట్రాలకూ విస్తరించాయి. కేరళ తీరం, ఈశాన్య ప్రాంతాలను ఒకేసారి నైరుతి తాకడం చాలా అరుదైన విషయం. 2017లోనూ ఇలాంటి సందర్భమే చోటు చేసుకుంది. ఈ ఏడాదీ అలాగే జరుగుతుందని నిపుణుల అంచనా. ఐఎండీ డేటా ప్రకారం 2009లో మే 23న రుతుపవనాలు కేరళను తాకాయి.

## ఏసీ కంప్రెసరే కారణం... తేల్చి చెప్పిన ప్రాథమిక నివేదిక

హైదరాబాద్, మే 21

హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మొ?త్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారుచెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మొ?త్తం 10 గదులకు గాను.. 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు. ఇక ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌కు హెచ్ఆర్సీ నోటీసులు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను జూన్ 30వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ నగరంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాల్లో ఇంత మంది మరణించటం ఇదే తొలిసారి. ఈ విషాదకర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాయి.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మెప్మాలు

మహబూబ్ నగర్, మే 21

మెప్మా పరిధిలోని సహాయక సంఘాల్లో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.మున్సిపాలిటీల పరిధిలో ఉండే పొదుపు సహాయక సంఘాల సభ్యుల లె క్కలు పద్దులు చూసేందుకు ప్రభుత్వం ఆర్పీలు ( రిసోర్స్ పర్సన్లు) ఏర్పాటు చేసింది. ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులకు లోన్లు అందజేయాల్సి ఉన్నది.అయితే ఆర్పీ లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. 50వేల రు ణాలు ఇవ్వాల్సిన చోట లక్ష రూపాయల వరకు కూడా ఇ చ్చి తాము ఆ డిందే ఆట పాడింది పాటగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే మహబూబ్నగర్లో పలువురు ఆర్పి లపై ప్రజావాణిలో ఫిర్యాదులు సైతం చేయడం జరిగింది. మహబూబ్నగర్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో 135 మంది ఆర్పీలు ఉన్నారు. ఇలా ఉ మ్మడి పాలమూరు జిల్లాలో 451 మంది పైగా ఆర్పీలు ఉన్నారు. పేదరిక నిర్మూలన కార్యక్రమం లో భా గంగా మహిళా సంఘాల కు వడ్డీలేని రుణాలు ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన మెప్మ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వం భాదేపల్లి లో 23 మంది ఆర్.పి లను నియమించినది. మహిళా సంఘాల కు బ్యాంక్ ల ద్వారా రుణాలు ఇప్పించేపనికి ఈ సదరు ఆ ర్.పి లు లోన్లు ఇప్పించి లంచవతారం ఎత్తుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా యి.నిరుపేదలైన మహిళలు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్.పి ల ద్వారా రుణాలు మంజూరు చేయాలని వాళ్ల ఇండ్ల చుట్టూ తిరుగుతూ ఉంటే లక్షకు రూ.2 నుంచి 5000 వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలా కాకుండా మొత్తం గా కో టి రూపాయల లోన్ కు ఒక రేట్ ఫిక్స్ చేసి డబ్బు వసూలు చేస్తున్నట్లు మహి ళా సభ్యులు ఆరోపిస్తున్నారు. మహిళా సాధికారత కో సం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెప్మా ఉద్దే శం నీరుగారిపోయింది.ఆర్. పి లకు నెల కు6000 జీతం తోపాటు 1500 గౌరవ వేతనంగా మహిళా సంఘాల నుండి తీసుంటూనే ఇలా చేయడంపై మహి ళా సంఘాల సభ్యులు దుమ్మెత్తి పోస్తున్నారు. కోట్ల రూపాయల మహిళా సంఘాలకు ఇప్పించే రుణాల కోసం లంచాలు లాగుతున్నారు.ఇదే విషయమై ఆర్పీలపై టౌన్ కోఆర్డినేటర్లు జిల్లా కో ఆర్డినేటర్లకు ఫిర్యాదు చేసిన ఫలితం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా ఈ ఆర్పిలపని తీరు మారడం లేద ని మహిళా పొదుపు సంఘాలు మండి పడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డదారులు తొక్కుతున్న ఆర్పీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తప్పు... తప్పే... ఎవరు చేసినా. బిజెపి నేత బి పి ప్రతాప్ రెడ్డి

మైదుకూరు

తప్పు..తప్పేనని ...అది ఎవరు చేసినా తప్పు కిందికే వస్తుందని అందుకు నిదర్శనమే పైన కనపడుతున్న ( బోర్డు)నామ పలకం నిదర్శనమని మైదుకూరు బిజెపి నేత బిపి ప్రతాప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన బోర్డు లో ఉన్న బొక్కాయిపల్లి అనే నామ పలకం ఏర్పాటు చేశారు అయితే ఆ ఊరి అసలు పేరు బక్కాయ పల్లి పేరులో దొర్లిన అక్షర దోషం వల్ల తప్పుడు అర్థాలు వచ్చే ఉద్దేశం ఉంది

## 13 పెంచిన చార్జీల నుంచి 10 శాతం తగ్గింపు

హైదరాబాద్, మే 21, (

హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన ఛార్జీలను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు పేర్కొంది. ఈ తగ్గింపు మే 24 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది.

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బిగ్ రిలీఫ్, పెంచిన ఛార్జీల్లో 10 శాతం తగ్గింపుహైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం...టికెట్ల రేట్ల పెంపుపై మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను సవరించింది. పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గిస్తున్నట్లు తాజాగా ప్రకటించింది.తగ్గిన మెట్రో ఛార్జీలు మే 24 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. ఇటీవల కనీస ఛార్జీలను రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ఠ ఛార్జీ రూ.60 నుంచి రూ.75కు పెంచుతున్నట్లు మెట్రో రైల్ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే.

10 శాతం తగ్గింపు

మెట్రో ప్రయాణికులపై భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఛార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రోలో ప్రయాణిస్తున్న అల్పాదాయ ప్రజలపై భారం పడకూడదని పెంచిన ఛార్జీలపై 10శాతం తగ్గించినట్లు చెప్పారు.హైదరాబాద్ మెట్రో ఇటీవల ఛార్జీలు పెంచింది. పెంచిన ఛార్జీలు మే 17 నుంచి అమల్లోకి వచ్చింది. కనీస టికెట్ ఛార్జీలు రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి 75కు మెట్రో యాజమాన్యం పెంచింది.కొత్తగా సవరించిన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ తెలియజేసింది. మొత్తం మూడు మెట్రో కారిడార్లలో అన్ని ఛార్జీల్లో మే 24 నుంచి ఈ డిస్కౌంటు అమల్లోకి వస్తుంది. నిలకడగా కార్యకలాపాల నిర్వహణపై దృష్టి పెడుతూ, ప్రయాణికుల అవసరాలను తీర్చడంలో ముందుండటంలో మెట్రో రైలు నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని మెట్రో రైలు యాజమాన్యం పేర్కొంది.ఫేర్ ఫిక్సేషన్ కమిటీ సిఫార్సుల మేరకు, అలాగే దీర్ఘకాలంలో మెట్రో కార్యకలాపాలను సుస్థిరంగా నిర్వహించేందుకు సమగ్ర వ్యూహంలో భాగంగా ఛార్జీలు సవరించామని మెట్రో అధికారులు పేర్కొన్నారు. దూరదృష్టితో వ్యవహరిస్తూ, ప్రయాణికులకు అందుబాటు స్థాయిలో సేవలు అందించాలన్న నిబద్ధతతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు."బాధ్యతాయుతమైన పట్టణ ప్రాంత ట్రాన్సిట్ ఆపరేటరుగా, హైదరాబాద్ వాసులకు సమర్థవంతమైన, అందుబాటు స్థాయిలో మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించేందుకు మెట్రో రైల్ కట్టుబడి ఉంది. మెట్రో కార్యకలాపాలను నిలకడగా కొనసాగించేందుకు ఛార్జీలను సవరించక తప్పలేదు"– ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డిఅయినప్పటికీ ప్రయాణికులపై ఆర్థిక భారం పడనివ్వకుండా చూసేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తాం. ఇందులో భాగంగానే, ప్రయాణికుల ఫీడ్‌బ్యాక్ తో కొత్తగా సవరించిన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంటు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాం. అందుబాటు ఛార్జీల్లో రోజువారీ ప్రయాణాలకు వీలు కల్పించాలన్న మా చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది" –ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి

మూడు కారిడార్లలో

"2025 మే 24 నుంచి మొత్తం మూడు మెట్రో కారిడార్లలోని అన్ని ఛార్జీల జోన్ల వ్యాప్తంగా ఈ డిస్కౌంటు అమల్లోకి వస్తుంది. మాకు మద్దతుగా నిలుస్తున్న ప్రయాణికులకు కృతజ్ఞతలు" అని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి తెలిపారు.హైదరాబాద్ మెట్రో ఇటీవల ఛార్జీలు పెంచింది. పెంచిన ఛార్జీలు మే 17 నుంచి అమల్లోకి వచ్చింది. కనీస టికెట్ ఛార్జీలు రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి 75కు మెట్రో యాజమాన్యం పెంచింది.

## కబ్జాలపై కుప్పలు, తెప్పలుగా ఫిర్యాదులు

హైదరాబాద్, మే 21,

హైడ్రా ప్రజావాణికి సామాజిక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాల స్థలాల కబ్జాపై ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రజావాణిలో కబ్జాలపై 59 ఫిర్యాదులు వచ్చాయి.ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసేయడం పరిపాటిగా మారిపోయిందని అనుకుని, గమ్మున ఉండడంలేదు హైదరాబాద్ ప్రజలు. ఒకదాని తర్వాత ఒకటిగా పరిష్కారమౌతున్న తీరును చూసి హైడ్రాను ఆశ్రయిస్తున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తే దశాబ్దాల సమస్యకు పరిష్కారం ఇట్టే దొరుకుతోందని గ్రహించి నగరవాసులు పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాపై ఫిర్యాదులు చేస్తున్నారు.హైడ్రా ప్రజావాణికి వచ్చిన 59 ఫిర్యాదుల్లో 70 శాతం సామాజిక ఫిర్యాదులే ఉన్నాయి. టోలిచౌకి హకీంపేటలో బాబా హోటల్ వద్ద రోడ్డును ఆక్రమించి షాపు పెట్టేశారంటూ నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సుభాష్‌నగర్‌లో కొంపల్లికి వెళ్లే 50 అడుగుల రహదారి 100 అడుగుల మేర 10 ఫీట్లకే పరిమితమైందని స్థానికులు ఫిర్యాదు చేశారు.కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో సర్వేనంబరు 155లో ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన 3500 గజాల స్థలాన్ని కబ్జా చేస్తున్నారని భగత్‌సింగ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రజావాణికి ఫిర్యాదు చేసింది. గతంలో మున్సిపాలిటీ అధికారులు కూల్చేసినా దానిని మళ్లీ కబ్జా చేస్తున్నారని పేర్కొంది.

స్మశానాన్ని అమ్మేశారు

ఓయూ కాలనీలో తమ ప్లాట్ ను నలువైపుల మూసివేయడంతోపాటు రహదారి పక్కనే ఉన్న స్మశానాన్ని విక్రయించారని ఓ మహిళ ఫిర్యాదు చేశారు.మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల గ్రామంలో సర్వే నంబరు 33ల10లో మొత్తం13 ఎకరాల భూమి ఉండగా.. అందులో 6 ఎకరాల్లో మాతా అరవింద్ కాలనీ ఉంది.మిగతా 7 ఎకరాలను సొంతం చేసుకున్న వ్యక్తి తమది దేవాదాయ శాఖ పరిధిలో ఉందంటూ అధికారులకు ఫిర్యాదు చేసి రిజిస్ట్రేషన్లు అవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.నార్సింగి మండలం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ లోని డాలర్ హిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. సర్వే నంబరు .104ల1, 106, 113లలో సంతోష్‌రెడ్డితో అతని మిత్ర బృందానికి మొత్తం 60 ఎకరాల భూమి ఉంది. ఇందులోని 30 ఎకరాలలో 1998లో డాలర్‌హిల్స్ పేరిట సంతోష్‌రెడ్డి లే ఔట్ వేశారు. హెచ్ఎండీఏ ప్రిలిమనరీ లే ఔట్ తో మొత్తం 80 శాతం ప్లాట్లు అమ్మేశారు.సరైన సమయంలో చెల్లింపులు, అభివృద్ధి చేయకుండా లే ఔట్ రద్దయ్యేలా ప్రయత్నించారు. సాంకేతిక కారణాలతో 2005లో ఈ లే ఔట్‌ను హెచ్ఎండీఏ రద్దు చేసింది.స్థల యజమానులు కుమ్మక్కయి ఒక అవగాహనకు వచ్చి వ్యవసాయ భూమిగా తర్వాత మార్చుకున్నారు. ఇది అప్పటికే ప్లాట్లు కొన్నవారికి తెలియదు. తర్వాత ఎల్ఆర్ఎస్ ద్వారా అనుమతులు తీసుకుని కొంత మంది ఇళ్లు కట్టుకున్నారు.డాలర్‌హిల్స్ లే ఔట్‌లోని 2 ఎకరాల పార్కు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను కలిపి పక్కనే ఉన్న 30 ఎకరాల భూమికి జోడించారు. మొత్తం వ్యవసాయ భూమిగా పేర్కొంటూ ఎన్‌సీసీ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు సంతోష్‌రెడ్డితో పాటు భూమిపై హక్కు ఉన్నవారు అమ్మేశారు. 2016 నుంచి ఈ వివాదం కోర్టులో ఉంది.కోర్టులో వివాదం ఉండగానే అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. అయినా అనుమతులేవీ లేకుండా ఎన్‌సీసీ అక్కడ నిర్మాణాలు చేపడుతోందని డాలర్‌హిల్స్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ నెల 14న క్షేత్రస్థాయిలో అధికారులతో పరిశీలించారు.హైడ్రా కార్యాలయానికి ఇరు పక్షాలను పిలిచి విచారించారు. సంతోష్‌రెడ్డిపై తాము నార్సింగ్ పోలీసు స్టేషన్ లో కేసు కూడా పెట్టామని ప్లాట్ల యజమానులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్‌సీసీ సంస్థ చేపట్టిన నిర్మాణాలను ఆపడమే కాకుండా.. వాటిని హైడ్రా తొలగించింది.

## పెళ్లిళ్ల పేరమ్మలు...మాయల ఫకీర్లు

హైదరాబాద్, మే 21, (

ఒళ్లు కదలకుండా.. కూర్చున్న చోట నుంచి అడుగు బయటపెట్టకుండా డబ్బులు సంపాదించాలి అనుకునే వారు మన సమాజంలో పెరిగిపోతున్నారు. డబ్బు సంపాదన కోసం ఎలాంటి అడ్డదారులు తొక్కడానికి అయినా వెనకాడటం లేదు కొందరు. తాజాగా ఈ కోవకు చెందిస సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. వృద్ధులను టార్గెట్ చేసుకున్న ఇద్దరు మహిళలు నయా దందాకు తెర తీశారు. ఈ క్రమంలో 80 ఏళ్ల వృద్ధుడిని నమ్మించి.. అతడి వద్ద నుంచి సుమారు రూ.1.77 లక్షలు కాజేశారు. మోసపోయిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. ఈ కిలేడీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు కిలేడీలు వృద్ధులకు పెళ్లి సంబంధాలు చూస్తామంటూ ఆశపెడతారు. నమ్మి వీరితో మాట కలిపితే లక్షలు కాజేస్తారు. 80 ఏళ్ల వృద్ధుడి ఫిర్యాదుతో ఈ పెళ్లిళ్ల పేరమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన కటారు తాయరమ్మ అలియాస్ సరస్వతి.. కొంత కాలం నుంచి హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్‌లోని పీఅండ్‌టీ కాలనీలో నివాసం ఉంటుంది. మరో మహిళ ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన కూనపరెడ్డి స్వాతి. ప్రస్తుతం ఈమె మల్కాజిగిరిలోని సత్యానాగేంద్ర కాలనీలో నివాసం ఉంటుంది. దీనికన్నా ముందు స్వాతి కూడా పీఅండ్‌టీ కాలనీలోనే ఉండేది. ఈ సమయంలోనే స్వాతి, సరస్వతిలకు పరిచయం ఏర్పడిందిఅప్పటికే వీరు ఇద్దరు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. భర్తల సంపాదన కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. దీంతో వారిద్దరూ ఎలాగైనా సరే డబ్బు సంపాదించాలని భావించారు. ఇందుకోసం ఓ ప్లాన్ వేసుకున్నారు. దీనిలో భాగంగా ఓ మ్యారేజ్ బ్యూరో ప్రారంభించారు. వ?ద్ధులకు పెళ్లి సంబంధాలు కుదుర్చుతామంటూ ప్రచారం చేసుకున్నారు. దీని గురించి కొన్ని పేపర్లలో యాడ్స్ కూడా ఇచ్చారు.ప్రకటన చూసిన ఖమ్మం జిల్లా మధిర జామాపురానికి చెందిన ఇరుకుమాటి చిన్నకొండయ్య (80) అనే వృద్ధుడు.. గతేడాది అక్టోబర్‌లో రెండో పెళ్లి కోసం వీరిని సంప్రదించాడు. పదేళ్ల క్రితం చిన్నకొండయ్య భార్య మరణించింది. అప్పటి నుంచి అతడు ఓ వృద్ధాశ్రమంలో ఉంటున్నాడు. గతంలో అతడు ధర్మహోమియో మెడికల్ ప్రాక్టిషనర్‌గా పనిచేసేవాడు. వృద్ధాశ్రమంలో ఉండటం కష్టంగా ఉండటంతో.. తోడు మళ్లీ పెళ్లి చేసుకోవాలని అనుకున్నాడు. అదే సమయంలో కిలేడీలు ఇచ్చిన ప్రకటన ఇతడి కంట పడింది.పెళ్లి ప్రకటన చూసిన చిన్నకొండయ్య.. స్వాతి, సరస్వతిని ఫోన్‌లో సంప్రదించాడు. వారు ఓ సంబంధం ఉందని.. వివరాలు కావాలంటే హైదరాబాద్‌కు రావాలని తెలిపారు. దీంతో నిజంగానే పెళ్లి సంబంధం చూపిస్తారనే ఆశతో.. కొండయ్య హైదరాబాద్ వచ్చాడు. రెండు రోజుల పాటు పెళ్లి గురించి మాట్లాడుకున్నారు. ఆ తర్వాత ఈ ఇద్దరు కిలేడీలు ఆయన్ని సికింద్రాబాద్‌లోని ఓ షోరూంకు తీసుకెళ్లి చీరలు, సారెలు అంటూ పలు రకాల వస్తువులు, బట్టలు భారీగా కొనిపించారు.మళ్లీ కలుస్తామని చెప్పి.. వాటిని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆతర్వాత చిన్నకొండయ్య.. ఆ మహిళలకు ఫోన్‌చేయగా వారు స్పందించలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పెళ్లి సంబంధం పేరుతో.. సదరు మహిళలు తన వద్ద నుంచి రూ.1.77 లక్షలు కాజేశారని తెలిపాడు. చిన్నకొండయ్య ఫిర్యాదు మేరకు హైదరాబాద్ మహంకాళి పోలీసులు తాజాగా ఈ ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు.

## ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

ఖమ్మం, మే 21,

హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ–7, ఖ–8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

## రేవంత్ కాళ్లకు మొక్కిన ఐఏఎస్ సీఎస్ సీరియస్ వార్నింగ్

హైదరాబాద్, మే 21

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటలో పర్యటించారు. అక్కడ ఓ సభలో ప్రసంగించారు. ఆ సమయంలో ఐఏఎస్ అధికారి డా. ఎ. శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఈ ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అచ్చంపేటలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓ ప్రభుత్వ ఆయన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్ననగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఐఏఎస్ ఏ.శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇక్కడ ఐఏఎస్ కాళ్లు మొక్కిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గమనించనట్టు తెలుస్తోంది. కానీ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు ఎవరూ అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు. ఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలి అంటూ తెలంగాణ సీఎస్ రామకృష్ణ మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని.. ప్రజా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు అనుచిత ప్రవర్తన మానుకోవాలని అన్నారు. ఐఏఎస్ అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజల్లో అధికారుల పట్ల ఉన్న నమ్మకం తగ్గుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. అధికారి ఎల్లప్పుడు పరిపూర్ణ నిజాయితీతో ఉండాలని సూచించింది.

ఇకపై ఇలాంటి చర్యలు జరిగే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పింది. ఐఏఎస్ అధికారుల అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవని..ప్రజల్లో గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల తీరు మారాలని సీఎస్ చాలా గట్టిగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా 1964 తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ అతిక్రమించొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు. ఐఏఎస్ అధికారులు పూర్తి స్థాయిలో గౌరవాన్ని కోల్పోతున్నారన్న విమర్శలు అప్పట్లో వచ్చేవి. అయితే ఇలా చేయవద్దని అప్పట్లో ప్రబుత్వం కానీ.. ఇంకెవరూ కానీ ఆదేశించలేదు. కానీ ఇప్పుడు మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఐఏఎస్ శరత్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి.. అధికారులంతా రూల్స్ పాటించేలా చూడాలని.. సీఎస్ కు సూచించినట్లుగా తెలుస్తోంది. అందుకే సీఎస్ ప్రత్యేకంగా అధికారులకు సందేశం పంపారని అంటున్నారు.

================

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మే 21(భారత శక్తి) : ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, లతో కలిసి జిల్లాలో ముఖ్యమంత్రి పాల్గొనే సికే.

దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభా స్థలం వద్ద జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినచర్యలో భాగస్వామ్యం కావాలి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





కడప, మే 21(భారత శక్తి): యోగా తోనే సర్వ మానవాళికి ఆరోగ్య యోగం సిద్ధిస్తుందని, దైనందిన జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కడప ఇండోర్ స్టేడియం నందు కర్టెన్ రైసర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్.లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా మంత్" నేటి నుంచి మొదలైందన్నారు. "యోగాంధ్ర క్యాంపెన్ -2025" లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న ఈ మాసోత్సవాల్లో యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ, యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఒక యాప్ ని కూడా ప్రారంభించడం జరిగిందని, ఆ యాప్ లో అందరూ రిజిస్టర్ కూడా కావచ్చున్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ యాప్ ని ఉపయోగించాలన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ నేటి ఉరుకులు, పరుగుల జీవనంలో చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. జిల్లా ఎస్పీ, జేసీ, వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ తో పాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు హాజరు కానున్న వీఆర్వో, వీఆర్ఏ లు నియమాలను పాటించాలి: అదనపు కలెక్టర్ మహేందర్ జి.



ములుగు జిల్లా ప్రతినిధి, మే 21 (భారత శక్తి): ఈనెల 25న జిపిఓ పరీక్షలకు హాజరయ్యే అర్హులైన అభ్యర్థులు వీఆర్వో, వీఆర్ఏలు తప్పకుండా పరీక్ష నియమాలను పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ .మహేందర్ జీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గతంలో పనిచేసిన వీఆర్వో, వీఆర్ఏలు తిరిగి రెవెన్యూ శాఖలో చేరడానికి ప్రస్తుతం పలు శాఖలో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు విఆర్ఓలకు సైతం ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన వారందరికీ గ్రామాలలో ఉద్యోగ విధులు నిర్వహించడానికి ఈ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే వీఆర్వో, వీఆర్ఏలు హాల్ టికెట్ పైన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి ఫోటో పైన, నామినల్ రోల్ కోసం మరొక పాస్ ఫోటోపై ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి యొక్క సంతకంతో ఆటేస్టేడ్ చేయించి పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని అన్నారు. సందేహాలకు టోల్ ఫ్రీ 9493716990 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# రాజన్న గుడి చెరువులో మృతదేహాలు లభ్యం.



వేములవాడ, మే 21 (భారత శక్తి) : వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో(మగ) రెండు గుర్తు తెలియని మృతదేహాలు బుధవారం స్థానికులు గమనించి తెలియజేయడంతో, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలు చాలావరకు పాడైపోయినట్లు తెలుస్తోంది. మృతదేహాలను బయటకు తీసిన గజ ఈతగాళ్ళు. మృతుల వివరాలు తెలియాల్సి ఉందని పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

# విద్యాప్రమాణాలు మెరుగు పరచడంలో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర : కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి , మే 21: ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం లో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయులను దిశ నిర్దేశం చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మొదటి దశ శిక్షణ పూర్తయిందని, రెండవ దశలో 800 మందికి మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు సకాలంలో తల్లిదండులతో టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫారం సిద్ధంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జి గంగా కిషన్, ఏ సీ జీ ఈ బలరాం, పరీక్షల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే21: బుధవారం డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశములో హస్గుల్, కుర్లా గ్రామాలకు స్థానిక అవసరాలకు సంబ%శీ%ధి%శీ%చి ఇసుక లభ్యత , దాని పర్యావరణ అనుమతులు, మట్టికీ సంబ%శీ%ధి%శీ%చి కనీస పరిమాణము లో స్థానిక అవసరాలకు తహసిల్దారులకు అనుమతి ఇచ్చి సులబమైన పద్ధతి మరియు ఇసుక రవాణా నియంత్రించడం లో చెక్ పోస్టులు పెట్టేందుకు కావలసిన ఏర్పాట్ల గురించి మొదలగునవి చర్చించడము జరిగింధి.

ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వి. విక్టర్ అదనపు కలెక్టర్, కె.ఎన్. రెడ్డి, అడిషనలు ఎస్పీ, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్, ఇతర అదికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన రిలయన్స్ ట్రెండ్స్

## విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత.



వేములవాడ, మే 21 (భారత శక్తి) : ఇటీవల వెలుబడిన పదవ తరగతి ఫలితాల్లో వేములవాడ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను బుధవారం పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి విద్యార్థులను శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రిలయన్స్ షాపింగ్ యాజమాన్యం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు. అలాగే పై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి,మరెన్నో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు,విద్య నేర్పిన గురువులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు కృషి చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. విద్యార్థులలోని ప్రతిభను ప్రోత్సహించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కేరళ మోడల్ స్కూల్ పాఠశాల యాజమాన్యానికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ ఉమెర్ ఇసాక్, స్టాఫ్ నవ్య ,ప్రవీణ్,హరీష్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో రాణించిన మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన సిపి



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే21:జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలందర్ నిర్వహించిన మొదటి ఆల్ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 - 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ వుమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది.

ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందని. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, ఏ.ఆర్ ఏసిపి అంతయ్య పాల్గోన్నారు.

# పాలెం వాగు కాలువ పనులను నాణ్యత పరిమాణాలతో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్



వెంకటాపూర్/ములుగు జిల్లా ప్రతినిధి, మే 21(భారత శక్తి): బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన నాణ్యత పరిమాణాలతో పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిర్మాణం పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈఈ సాయి ప్రసాద్, కాంట్రాక్టర్లు, ఆయా సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## దేశానికి సాంకేతికతను తీసుకోచ్చి విప్లవాత్మక మార్పులకు కారణం రాజీవ్ గాంధీ: మల్లు నందిని విక్రమార్క

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 21:మధిర పట్టణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాందీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్తాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిదులు వివిధ హొదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### -పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 21:మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలి: టౌన్ ఏసీపీ రమణమూర్తి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 21:పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ ..బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు.అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్ధన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

## వర్ష ప్రభావం పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్





ములుగు జిల్లా ప్రతినిధి, మే 21 (భారత శక్తి) : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వర్ష ప్రభావం పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు.గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాక్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్దంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు.గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని ఆన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆత్యవసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు.గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు.వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు.గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను , మత్య కారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని,వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు , గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిధిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు , ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో , రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు: కలెక్టర్ దివాకర




వెంకటాపురం/ములుగు, మే 21 (భారత శక్తి):ములుగు జిల్లా లో బాండు మొక్కజొన్న విషయంలో రైతులకు నష్టపరిహారం ఇప్పించే విషయమై బుధవారం ఉదయం 11 గంటలకి వెంకటాపురం మండలంలో యోగిత నగర్ వంటిమామిడి ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హైటెక్ కంపెనీ ప్రతినిధులు, రైతులతో మాట్లాడి పెట్టుబడి వివరాలు తెలుసుకొని నష్టపరిహారం ఖరారు చేసారు. దీనిని నమూనాగా తీసుకొని మిగతా గ్రామాల్లో వ్యవసాయ అధికారి, కంపెనీ ప్రతినిధులు వారు పర్యటించి రైతుల దగ్గర నుంచి పెట్టుబడి వివరాలు తెలుసుకుని నష్టపరిహారం ఖరారు చేస్తారని కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మార్వో పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

వేములవాడ, మే 21 (భారత శక్తి) : దేశానికి సాంకేతికను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం వేములవాడ పట్టణం తిప్పాపురంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. అంతేకాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. ఆయన ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం పరితపించిన అవిశ్రాంత వీరుడు, నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సయ్యద్ సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్,ముప్పిడి శ్రీధర్, వలి నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





## కామన్ యోగా ప్రోటోకాల్ పోస్టర్ ఆవిష్కరణ

కడప, మే 21(భారత శక్తి) : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో "కామన్ యోగా ప్రోటోకాల్" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు ఆవిష్కృతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన జీవితాన్ని మనమే ఆరోగ్యంగా తీర్చి దిద్దుకోవాలి ఇందుకు ఉపకరించే విద్య యోగా విద్య అన్నారు. మనిషి వ్యక్తిత్వ వికాసానికి, శారీరక, మానసిక ఎదుగుదలకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్(%=ణణ%) డా. శేఖర్ రాజు, సీనియర్ మెడికల్ ఆఫీసర్(%ూమీూ%) డా. మురళి బాబు, డా.రామ్మూర్తి , యోగా తెరపిస్ట్ పెంచల ప్రసాద్, డా రంగ పాల్గొన్నారు.



# భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 21:ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామంలో పైలెట్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం -2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు. గతంలో 1930 సంవత్సరంలో భూ సర్వే జరిగిందని, నేడు అదే భూమిపై వంద మంది యాజమాన్యం వారసత్వంగా ఉండే అవకాశం కూడా ఉందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం చే శిక్షణ అందించి అందుబాటులో పెడుతుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా ద్వారా కొనుగోలు జరిగిన లావాదేవీలు మన ఖమ్మం జిల్లాలో దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో కూడా మమ్మల్ని పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని, నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరుగుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భూ హక్కుల యాజమాన్య ఆర్డర్ లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాలలో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుందని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాలను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి నంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి

## -పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు.





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మే 21:వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా వెంకటరామారావు దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళు న్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు.

సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో అధునాతన బస్టాండ్ !

## -ఏపీలోనే నెంబర్ వన్ కాంప్లెక్స్

## -గాలిగోపురం టెంపుల్ ఆకారంలో కాంప్లెక్స్

## - పది అంతుస్థల భవనాలు, పదో అంతస్తుపై హెలిప్యాడ్

## -బస్టాండు నలువైపులా రోడ్లు, సకల సౌకర్యాల కల్పన





తిరుపతిజిల్లా ప్రతినిధి, మే 21, (భారతశక్తి): తిరుపతిలోని తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్నీ సౌకర్యాలు ఒకేచోట లభించేలా తిరుపతిలో కోసం కొత్త బస్టాండ్ రాబోతోంది. ప్రస్తుత బస్టాండ్ స్థానంలోనే అత్యాధునిక అల్ట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. భక్తులకు అన్ని వసతులు ఒకే చోట అందించేలా ఇది ఉంటుంది. దాదాపు రూ.500 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో బస్టాండ్‌తో పాటు హెటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు కూడా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ స్థలాన్ని ఇవ్వనుండగా కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొంత పెట్టుబడి పెడుతుంది. ప్రైవేటు సంస్థ ద్వారా మిగిలిన నిధులను సమకూరుస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని ప్రతిబింబించేలా దీని డిజైన్ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న తిరుపతి బస్టాండ్ 13.18 ఎకరాల్లో ఉంది. కొత్త టెర్మినల్‌ను 12.19 ఎకరాల్లో నిర్మిస్తారు. ప్రస్తుత బస్టాండ్‌కు మూడు వైపులా రోడ్లు ఉన్నాయి. కొత్త టెర్మినల్‌కు మాత్రం నాలుగు వైపులా రోడ్లు ఉండేలా డిజైన్ చేశారు. కొత్త బస్టాండ్‌లో రెండు అంతస్తుల సెల్లార్ ఉంటుంది. ఈ సెల్లార్‌లో బైక్‌లు, కార్లు పార్కింగ్ చేయడానికి ఉపయోగిస్తారు. గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం బస్టాండ్‌కు కేటాయిస్తారు. ఇక్కడ 98 ప్లాట్‌ఫామ్‌లతో పెద్ద బస్టాండ్ ఉంటుంది. అంతేకాదు, 50 బస్సులు పార్కింగ్ చేయడానికి, ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ కోసం కూడా ఏర్పాట్లు చేస్తారు. మొదటి, రెండో అంతస్తుల్లో కొంత భాగాన్ని ఆర్టీసీ కార్యాలయాలకు ఇస్తారు. మిగిలిన స్థలంలో ఫుడ్‌కోర్టులు, దుకాణాలు ఉంటాయి. మూడో అంతస్తును సర్వీసుల కోసం వదిలేస్తారు. అంటే భవనానికి సంబంధించిన విద్యుత్ పనులు, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ వంటివి ఇక్కడ ఉంటాయి. నాలుగు నుంచి ఏడో అంతస్తు వరకు హెటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, ఇతర వ్యాపార అవసరాలకు ఉపయోగిస్తారు. ఎనిమిది, తొమ్మిది, పదో అంతస్తుల్లో బ్యాంకులు, ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల కార్యాలయాలు ఉంటాయి. పదో అంతస్తు పైన హెలికాప్టర్ దిగడానికి హెలిప్యాడ్ కూడా నిర్మిస్తారు. మొత్తం మీద 1.54 లక్షల చదరపు అడుగుల మేర బిల్డింగ్ ఉంటుంది.

ఈ ప్రాజెక్టులో ఆర్టీసీ విలువైన స్థలాన్ని ఇస్తున్నందన పెట్టుబడి పెట్టడం లేదు. నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొంత, కాంట్రాక్ట్ సంస్థ కొంత పెట్టుబడి పెడతాయి. ప్రాజెక్టు పూర్తయ్యాక హెటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, బ్యాంకులు, కార్యాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆర్టీసీ, నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌కాంట్రాక్టర్ సంస్థ పంచుకుంటాయి. ఎవరికి ఎంత వాటా వస్తుందనేది ఒప్పందం చేసుకుంటారు. బస్టాండ్ నిర్మాణం జరిగే సమయంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూస్తారు. ప్రస్తుత బస్టాండ్‌ను రెండు, మూడు చోట్లకు మారుస్తారు. కొన్ని బస్సులను మంగళం డిపోకి పంపుతారు. అలిపిరి దగ్గర టీటీడీ స్థలం, తిరుచానూరు మార్గంలో కొన్ని చోట్ల తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటు చేస్తారు.


# యోగాంధ్ర 2025''పై విస్తృత అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిలి

కడప, మే 21(భారత శక్తి) : జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర 2025పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లాలో "యోగాంధ్ర 2025" మాసోత్సవాల నిర్వహణపై.. అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. ''యోగాంధ్ర 2025''పై జిల్లాలో విస్తృత అవగాహన వెబ్ సైట్, యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక దశలో అనగా మే 21 నుంచి 27వ తేదీ వరకు జిల్లా స్థాయిలో టీవోటీలను గుర్తించి శిక్షణ అందిస్తామని, 28వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు మండల లెవెల్ లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 04 నుంచి 16వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణలు నిర్వహించాలన్నారు. మే 28 నుంచి జూన్ 03వ తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, దానిలో భాగంగా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేయాలన్నారు. జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించాలన్నారు. ప్రత్యేకించి మండల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఎస్ హెచ్ జీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు.. మొదలైన శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు.



కల్పించడంతోపాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జూన్ 21న విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మన జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామ వార్డు స్థాయి వరకు జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి, గ్రామ స్థాయి నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జిల్లా జేసీ వ్యవహరిస్తారని మండల, గ్రామ స్థాయిలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని.. జిల్లాలో మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమానిస్ట్రేషన్ ఉంటుందన్నారు. సాధారణ పరిపాలనా శాఖ అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, క్రీడా, ఆయూష్ తదితర ప్రముఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. అందుకోసం ప్రత్యేక అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన పెంచాలన్నారు. ప్రజలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. నిర్వహించి, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేయాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో ముందస్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, టూరిజం అధికారి సురేష్ కుమార్, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి అదిశేషారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధి కి అందరం కృషి చేయాలి: మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మే 21:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన సేవలు అందజేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని మార్కెట్ యార్డ్ కమిటీ తో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో కొత్త గోదాం నిర్మించుటకి అలాగే పాత గోదాం మరమ్మత్తులకి ప్రతి పాదనలు తయారు చేయాలని తెలిపారు. మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులకి ఆదేశించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డులని పరిశీలించి రైతులకి, సమాజానికి ఉపయోగపడే ఏ పనికైనా సహకరిస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. మార్కెట్ యార్డ్ స్థలం, సివిల్ సప్లై గోదాం స్థలం లు ఆక్రమణ కి గురి కాకుండా కమిటీ సభ్యులు, అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్, ఆర్డివో శ్రీనివాసులు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, అధికారులు, సిబ్బంది, మార్కెట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదాన్ని బి ఆర్ ఎస్, బి జె పి లు రాజకీయం చేస్తున్నాయి :టిపిసిసి అధికారిక ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్



హైదరాబాద్, మే 21( భారత శక్తి): గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదంపై బిఆర్ఎస్ మరియు బిజెపిల "సున్నితత్వం లేని మరియు అవకాశవాద రాజకీయాలను" తెలంగాణ కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది, టిపిసిసి అధికారిక ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ ప్రతిపక్ష పార్టీలు దుఃఖిస్తున్న కుటుంబాలతో నిలబడటానికి బదులుగా "శవాలపై రాజకీయాలు చేస్తున్నాయని" ఆరోపించారు.బుధవారం గాంధీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నిజాముద్దీన్ మాట్లాడుతూ, నిందలు వేయడం మానేసి, తెలంగాణ అంతటా ప్రజలను కేంద్రీకరించి అగ్నిమాపక భద్రతా ఉద్యమాన్ని ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.మే 19న గుల్జార్ హౌజ్‌లోని ఒక వాణిజ్య సముదాయంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో పిల్లలు సహా పదిహేడు మంది ప్రాణాలు కోల్పోయారు. "ఇది కేవలం విషాదం కాదు – ఇది ఒక మేల్కొలుపు పిలుపు" అని నిజాముద్దీన్ అన్నారు. "ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసరంగా మరియు కరుణతో స్పందించి, మరణించిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్-గ్రేషియాను ప్రకటించి, అన్ని రకాల సహాయాన్ని అందించగా, %దీ=హా% మరియు %దీభీూ% రాజకీయ మైలేజ్ కోసం మృతులను ఉపయోగించుకోవాలని ఎంచుకున్నాయి."ప్రధాన సమస్య – ప్రజా భద్రత – నుండి దృష్టిని మళ్లించడానికి ప్రతిపక్ష నాయకులు రాజకీయ బురద జల్లడంలో పాల్గొనడం ద్వారా చేస్తున్న సిగ్గులేని ప్రయత్నాలను ఆయన ఖండించారు. "హైదరాబాద్‌ను బాగుచేయడానికి సహాయం చేయడానికి బదులుగా వారు వార్తల్లో నిలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రమాదకరమైనది, అవమానకరమైనది మరియు ఆమోదయోగ్యం కానిది" అని ఆయన అన్నారు.జవాబుదారీతనం మరియు సంస్కరణల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, అగ్నిప్రమాదానికి కారణాన్ని గుర్తించడానికి మరియు భవిష్యత్తులో విషాదాలను నివారించడానికి ముఖ్యమంత్రి ఇప్పటికే సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారని నిజాముద్దీన్ అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి సమగ్ర దర్యాప్తు మరియు దీర్ఘకాలిక సిఫార్సుల కోసం ఆరుగురు సభ్యుల ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.

"ఇది నిందను మార్చడం గురించి కాదు. ఇది వ్యవస్థను సరిదిద్దడం గురించి. అగ్ని భద్రత అనేది నినాదం కాదుబీ ఇది పౌర అవసరం" అని ఆయన అన్నారు.నివారించగల అగ్నిప్రమాదాలను సాధారణ ప్రమాదాలుగా పరిగణించలేమని కాంగ్రెస్ ప్రతినిధి నొక్కి చెప్పారు. "అగ్నిప్రమాదం జరిగిన ప్రతిసారీ, మనం 'షార్ట్ సర్క్యూట్' అని వింటాము. కానీ వాటికి కారణమేమిటి? ఏమి చేయాలో ప్రజలకు ఎవరు అవగాహన కల్పిస్తున్నారు? నివారణ చర్యలు ఎందుకు లేవు?'' అని ఆయన ప్రశ్నించారు.ఇళ్ళు, పాఠశాలలు, అపార్ట్‌మెంట్లు మరియు వాణిజ్య ప్రదేశాలలో రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలను తక్షణమే నిర్వహించాలని నిజాముద్దీన్ పిలుపునిచ్చారు. క్రమం తప్పకుండా విద్యుత్ ఆడిట్‌లు, పీక్ అవర్స్ సమయంలో అధిక విద్యుత్ పరికరాల నియంత్రిత వినియోగం, అలారంల ఏర్పాటు మరియు సరైన వెంటిలేషన్ వ్యవస్థలను ఆయన సిఫార్సు చేశారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాలలో తరలింపు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు.ఆయన ప్రత్యేకంగా హైదరాబాద్ పాత నగరాన్ని ఎత్తి చూపారు, అక్కడ ఇరుకైన దారులు అగ్నిమాపక కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయి. "ఈ వీధుల్లో ప్రయాణించగల కాంపాక్ట్ వాహనాలతో అగ్నిమాపక శాఖను అమర్చాలి. 20వ శతాబ్దపు సాధనాలతో 21వ శతాబ్దపు మంటలను అదుపు చేయలేము" అని ఆయన అన్నారు.పాఠశాల స్థాయి భద్రతా విద్యకు బలమైన వాదనలు వినిపిస్తూ, పాఠ్యాంశాల్లో అగ్నిమాపక కసరత్తులను చేర్చాలని మరియు అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి పిల్లలకు శిక్షణ ఇవ్వాలని నిజాముద్దీన్ కోరారు. "అవగాహన ప్రాణాలను కాపాడుతుంది. జ్ఞానం మన ఉత్తమ రక్షణ" అని ఆయన అన్నారు, కాంగ్రెస్ త్వరలో ప్రభుత్వానికి సమగ్ర అగ్నిమాపక భద్రతా సంస్కరణ ప్రతిపాదనను సమర్పిస్తుందని ఆయన అన్నారు.గత కొన్ని రోజులుగా మీడియా ప్రచురించిన కలవరపెట్టే డేటాను ప్ర???్నతిస్తూ, 2025 మొదటి ఐదు నెలల్లోనే తెలంగాణలో 5,407 అగ్నిప్రమాదాలు నమోదయ్యాయని – వాటిలో 50 తీవ్రమైనవి మరియు 20 పెద్దవి. గత సంవత్సరం హైదరాబాద్‌లో మాత్రమే 2,500 కి పైగా అగ్నిప్రమాదాలు సంభవించాయి మరియు ఈ సంవత్సరం 450 కి పైగా అగ్నిప్రమాదాలు సంభవించాయి, ఎక్కువగా విద్యుత్ లోపాల కారణంగా.బేగమ్ బజార్, చందానగర్, పుప్పాలగూడ, పాషా కాలనీ, యాకుత్‌పురా, జియాగూడ, బజార్‌ఘాట్ మరియు స్వప్నలోక్ కాంప్లెక్స్‌లలో జరిగిన అగ్నిప్రమాదాలతో సహా ఇటీవలి విషాదాలను ఆయన జాబితా చేశారు. "ప్రతి కేసు ప్రతిస్పందనలో ఆలస్యం మరియు సంసిద్ధత లేకపోవడం ద్వారా గుర్తించబడింది. ఇవి యాదృచ్ఛికం కాదు. ఇవి హెచ్చరికలు.""ఇది వేలు చూపించే సమయం కాదు. వ్యవస్థను చక్కదిద్దే సమయం ఇది. నాటకం ఆపు. సంస్కరణను ప్రారంభించండి. వార్తల కోసం జీవితాలను వర్తకం చేయవద్దు. సురక్షితమైన తెలంగాణను నిర్మిద్దాం" అని నిజాముద్దీన్ అన్నారు.

# పచ్చదనాన్ని పెంపొందించాలి:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## -జిల్లా వ్యాప్తంగా రెండు దశల్లో 20 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం

వైయస్సార్ కడప జిల్లా, మే 21(భారత శక్తి) : జిల్లా అభివృద్ధిలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 20 లక్షలు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు రూం హాల్లో డీఎఫ్ వినీత్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మొక్కల పెంపకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... జిల్లాలో రెండు దశలలో జూన్ 27వ తేదీ పది లక్షల మొక్కలు, ఆగస్టు 29వ తేదీన పదిలక్షలు మొక్కల పెంపకం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసేలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు తగు కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో లక్ష్యానికి చేరువగా అడుగులు వేయాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు.ప్రకృతి సమతుల్యత పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సామాజిక అటవీ సంస్థ వారు మొక్కలు పంపిణీ చేయాలని, జిల్లా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో



అధికారులను, ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. రహదారుల పక్కన, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల కార్యాలయాల్లోనూ, చెరువుగట్టులు,ప్రభుత్వ భూములు వంటి అనుకూల ప్రాంతాలలో మొక్కలను విరివిగా నాటేందుకు సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్, అటవీ శాఖ అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# నేనే ధోని అయితే.. : సంజయ్ బంగర్



తానే ధోని అయితే.. ఇప్పటికే ఐపీఎల్ నుంచి తప్పుకొని ఉండేవాడినని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ అన్నాడు. గత కొన్నేళ్లుగా ఐపీఎల్ నుంచి ధోని రిటైర్‌మెంట్‌పై వార్తలు వస్తూనే ఉన్నాయి. రానున్న 2026 సీజన్‌లో తాను ఐపీఎల్ ఆడేది, లేనిదీ ఇంకా ఏ విషయమూ ధోని తేల్చి చెప్పలేదు. తానే ధోని స్థానంలో ఉంటే తగినంత క్రికెట్ ఆడి, ఫ్రాంఛైజీ ప్రయోజనాలు చూసుకున్న తర్వాత ఓ రోజు రిటైర్‌మెంట్ నిర్ణయం తీసుకుంటానని సంజయ్ బంగర్ అన్నాడు. అలాగే ధోని తన పర్యవేక్షణలోనే చెన్నై జట్టు పురోగతి సాధిస్తుందని భావిస్తుంటే వీడ్కోలు పలకడానికి అసలు సరైన సమయమే ఉండదని టీమ్ఇండియా మాజీ కోచ్ తన అభిప్రాయం వ్యక్తంచేశాడు. తాను లేకపోయినా చెన్నై జట్టు దానంతట అదే ముందుకుసాగుతుందనే వాస్తవాన్ని ఎంఎస్ ధోని అంగీకరించాల్సి ఉంటుందన్నాడు. 'రిటైర్‌మెంట్ అనేది ఎంఎస్ ధోని నిర్ణయం మీదే ఆధారపడి ఉంటుంది. నేనే ధోని అయితే మాత్రం క్రికెట్ ఆడింది ఇక చాలని భావిస్తా. ఫ్రాంఛైజీ ప్రయోజనాలు కూడా నెరవేర్చాను కాబట్టి ఆటకు వీడ్కోలు చెబుతా' అని సంజయ్ బంగర్ అన్నాడు. 'జట్టులో మార్పు అనేది ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది.



# దిగ్వేశ్.. ఎందుకింత ఆవేశం.. వివాదాల 'ముద్ర' అవసరమా?

కుర్రాళ్లు దూకుడుగా ఉండాలి. విరాట్ కోహ్లి( ఇండియన్ క్రికెట్‌లోకి వచ్చిన దగ్గర నుంచి భారత క్రికెట్‌లో ఈ ఒరవడి ఎక్కువైంది. ప్రత్యర్థిని ఆటతోనే కాకుండా మాటతోనూ ఢీకొనాలనే తత్వం పెరిగింది. వికెట్ పడ్డాక లేదా విజయం సాధించాక దూకుడుగా సంబరాలు చేసుకోవడం ఇందులో భాగమే. కొంతమంది కుర్రాళ్లు ఇదే బాటలో వెళ్తున్నట్లు కనిపిస్తోంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ( ) ప్లేయర్ దిగ్వేశ్ రాఠీ ( నే ఇందుకు ఉదాహరణ. విరాట్ గడ్డ దిల్లీ నుంచే వచ్చిన ఈ స్పిన్నర్.. తొలి ఐపీఎల్ )లోనే ఆటతో కాకుండా దూకుడుతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచాడు. వికెట్ తీశాక దురుసుగా సంబరాలు చేసుకుంటూ చాలాసార్లు జరిమానాలు ఎదుర్కొన్నాడు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో అతడు అభిషేక్ శర్మతో గొడవ పడి జరిమానాకు గురయ్యాడు. అంతేకాదు ఒక మ్యాచ్ సస్పెన్షన్ కూడా ఎదుర్కొంటున్నాడు.

### సంబరాలపైనే దృష్టి

వికెట్ తీసిన తర్వాత ఏ బౌలర్‌కైనా ఆనందం ఉంటుంది. కానీ సంబరాలు ప్రత్యేకంగా ఉండాలనుకొని దురుసుగా ప్రవర్తిస్తేనే ఇబ్బంది. ఐపీఎల్-18లో దిగ్వేశ్ మెరుగ్గానే బౌలింగ్ చేశాడు. 12 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు తీశాడు. తొలి ఐపీఎల్ అన్న ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో బంతులు వేస్తున్నాడు. కానీ వచ్చిన ఇబ్బందల్లా వికెట్ తీసిన ప్రతిసారీ నోట్‌బుక్ టిక్ సంబరాలు చేసుకోవడం. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఇలా దూకుడుగా సంబరాలు చేసుకోవడం వల్ల మ్యాచ్ ఫీజులో కోతను ఎదుర్కొన్నాడు.

కొత్త కుర్రాడు కదా! ఆ మాత్రం ఉత్సాహం ఉంటుంది. ఆ తర్వాత తగ్గుతాడని అనుకుంటే నోట్‌బుక్ సంబరాలనే కాస్త మార్చి గడ్డిపై సంతకం చేస్తున్నట్లు సెలబ్రేషన్స్ చేసుకోవడం మొదలుపెట్టాడు. ఐపీఎల్ చర్యలకు ఏమాత్రం బెదరకుండా అతడు తన యాటిట్యూడ్‌ను ప్రదర్శిస్తూనే ఉన్నాడు. ఆరంభంలో కొత్తగా అనిపించినా తర్వాత అభిమానులు కూడా విసుగొచ్చి సామాజిక మాధ్యమాల్లో విమర్శించడం మొదలుపెట్టారు. ఆటగాడిగా పేరు లేదు.. ఆడేది తొలి ఐపీఎల్.. అయినా ఎందుకంత దూకుడు అని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

### అభిషేక్‌కి బైబై చెప్పి..

సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో దిగ్వేశ్ దూకుడు ఇంకో దశకు వెళ్లింది. మెరుపు షాట్లతో మ్యాచ్‌ను లఖ్‌నవూకు దూరం చేసిన అభిషేక్ శర్మను ఔట్ చేసిన అతడు మరోసారి సంయమనం కోల్పోయాడు. మళ్లీ నోట్‌బుక్ సంబరాలతో కాస్త దూకుడుగా అభిషేక్‌కు బైబై చెప్పాడు. దీంతో సాధారణంగా నెమ్మదిగా ఉండే అభిషేక్ కూడా నోటికి పని చెప్పాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అంపైర్ వచ్చి సర్దిచెప్పాల్సి వచ్చింది. ఇంకేముంది మళ్లీ దిగ్వశ్‌కు జరిమానా పడింది. అంతేకాదు.. ఈసారి ఓ మ్యాచ్ నుంచి సస్పెండ్ కూడా అయ్యాడు. అభిషేక్‌కు కూడా జరిమానా పడినా దిగ్వేశ్ మాత్రం తన మ్యాచ్ ఫీజులన్నీ జరిమానాలకే వాడుతున్నట్లుందంటూ నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

దిగ్వేశ్ ఆవేశం తగించుకోకపోతే అతడి భవిష్యత్‌కే ఇబ్బందిని కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే దిగ్వేశ్ ఎంతో కష్టపడి ఐపీఎల్‌కు ఎంపికయ్యాడు. దేశవాళీ మ్యాచ్‌లు ఎక్కువగా ఆడకపోయినా టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు విజయ్ దహియా ప్రోత్సాహంతో లఖ్‌నవూ ఫ్రాంఛైజీ దిగ్వేశ్‌పై నమ్మకముంచి వేలంలో తీసుకుంది. సునీల్ నరైన్ శైలి బౌలింగ్.. ఇమ్రాన్ తాహిర్ తలకట్టుతో అతడు ఆరంభం నుంచే అభిమానులను ఆకట్టుకున్నాడు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ లఖ్‌నవూకు మంచి ప్రత్యామ్నాయంగా మారాడు. కానీ అనుచిత ప్రవర్తన, అతి సంబరాలు చేసుకునే శైలి వల్ల అతడి నైపుణ్యం కనుమరుగై.. వివాదాల మనిషి అనే ముద్ర పడుతోంది. జరిమానాలు పడడం పక్కన పెడితే ఈ ప్రవర్తన అతడి కెరీర్‌కు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. వచ్చే ఐపీఎల్‌లోనైనా కొత్త దిగ్వేశ్‌ను చూస్తామేమో!





# యువ ఆటగాళ్లు ఒత్తిడికి గురి కావొద్దు: ఎంఎస్ ధోని

ఐపీఎల్ 025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ , రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్ అనంతరం ధోని యువ క్రికెటర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చాడు.

'మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళు ,, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైకరేట్‌తో పరుగులు చేయాలనుకున్నప్పుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్స్‌లు కొట్టగల సామర్థ్యం వారి సొంతం' అని మ్యాచ్ అనంతరం ధోని అన్నాడు.

అలాగే మ్యాచ్‌లో తమ టీమ్ ప్రదర్శన గురించి కూడా మాట్లాడాడు. 'మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం. పేసర్ కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు' అని ఎంఎస్ ధోని వివరించాడు.

చెన్నై సూపర్ కింగ్స్ మే 25న ఈ సీజన్‌లో తన చివరి మ్యాచ్ ఆడనుంది. అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఆ మ్యాచ్‌లో చెన్నై, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఇందులో ధోని సేన నెగ్గి, విజయంతో సీజన్ ముగించాలని అభిమానులు కోరుకుంటున్నారు.



# 'హరిహర వీరమల్లు' పార్ట్ వన్ టైటిల్ అర్థమిదే: దర్శకుడు జ్యోతికృష్ణ

: పవన్ కల్యాణ్ (కథానాయకుడిగా రాబోతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' ( నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇందులోని 'అసుర హననం' పాటను ఐదు భాషల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దర్శక, నిర్మాతలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"పవన్ కల్యాణ్‌ను డైరెక్ట్ చేయడమే నాకు ఒక అవార్డు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన కారణం క్రిష్. ఆయన టార్చ్ వేసి నాకు ఇచ్చారు. నేను పూర్తి చేశాను. ఈ పాటకు 'అసుర హననం' అనే టైటిల్‌ను కీరవాణి సెలెక్ట్ చేశారు. ఈ పాటలోని ఫైట్స్ అన్నీ పవన్ కల్యాణ్ డిజైన్ చేసి కొరియోగ్రఫీ చేశారు. 60 రోజులు చిత్రీకరించాం. రెండు పార్ట్‌లుగా రానున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదలవుతుంది. స్వార్డ్ అంటే అర్థం ఖడ్గం. అందుకు నిదర్శనమే బాబీ దేవోల్ పాత్ర. ఇక స్పిరిట్ అంటే ధైర్యం. దాన్ని పవన్‌కల్యాణ్ పాత్రలో చూపించాం. వీరిద్దరి మధ్య జరిగే యుద్ధమే మా సినిమా. అందుకే ఈ టైటిల్ పెట్టాం" అని వివరించారు దర్శకుడు జ్యోతికృష్ణ.

"హరిహర వీరమల్లు నాకు చాలా ప్రత్యేకం. 5 ఏళ్ల క్రితం వేం దీన్ని ప్రారంభించాం. ఇది మొదలు పెట్టినప్పటికీ ఇప్పటికీ నాలో ఎన్నో మార్పులు వచ్చాయి. నేను పవన్‌కు వీరాభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను" – నిధి అగర్వాల్

"దర్శకుడు జ్యోతికృష్ణకు మంచి భవిష్యత్తు ఉంది. ఈ సినిమాకు సంబంధించిన అన్నీ పనులు ఒక్కరే చూసుకున్నారు. పవన్ కల్యాణ్ విషయానికొస్తే.. ఆయన మూర్తీభవించిన ధర్మాగ్రహం. ఈ సినిమా ఆయనకు మాత్రమే సరిపోతుంది. కార్చిచ్చు లాంటి మనిషి. ఇందులో మరో మూడు పాటలు ఉన్నాయి. అవి విడుదల చేసిన తర్వాత ట్రైలర్ ఉంటుంది. ఇందులో ఐటెం సాంగ్ ఉంది. ఆ పాటలో పవన్‌ను ఉద్దేశించి కొన్ని లిరిక్స్ రాశాం. ఇప్పుడు తనపై బాధ్యత ఎక్కువ ఉందని పవన్ వాటిని మార్చారు. ఆయన గొప్పతనానికి ఇది నిదర్శనం" – కీరవాణి

"ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని రూపొందించాం. నేను ఇండస్ట్రీకి వచ్చి 54 ఏళ్లు అవుతోంది. అన్ని భాషల్లోనూ హిట్ చిత్రాలు నిర్మించాను. సందేశాత్మక చిత్రాలు తీయడం నాకు ఆసక్తి. నేను పవన్‌తో 'సత్యాగ్రహి' అనే సినిమా తీయాలని భావించా. కొన్ని కారణాల వల్ల అది పట్టాలెక్కలేదు. తర్వాత 'వేదాళం' సినిమా రీమేక్ చేయాలనుకున్నాం. అదీ ఆగిపోయింది. తర్వాత క్రిష్ హరిహర వీరమల్లు లైన్‌ను చెప్పారు. నేను దీన్ని పవన్‌కు వివరించా. ఆయన వెంటనే ఓకే చేశారు. అనుకోని కారణాల వల్ల ఈ చిత్రం ఆలస్యమైంది. మా కుమారుడు జ్యోతికృష్ణ దీనికి దర్శకత్వం వహించాడు. అన్ని భాషల్లోనూ ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నాను" – ఏఎం రత్నం

# పుస్తకంగా మోహన్‌లాల్ జీవిత చరిత్ర.. పుట్టినరోజు నాడు గుడ్‌న్యూస్ చెప్పిన నటుడు

: అరవైల్లోనూ కుర్ర హీరోలతో పోటీపడుతూ.. బాక్సాఫీస్ లెక్కల్లో రికార్డులు సృష్టిస్తున్నారు అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ . వరుస సినిమాలతో మలయాళ ఇండస్ట్రీలో సరికొత్త చరిత్రను లిఖిస్తున్నారు. నేడు ఈ టాలెంటెడ్ హీరో 65వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈసందర్భంగా అభిమానులకు ఒక గుడ్‌న్యూస్ చెప్పారు. తన జీవిత చరిత్రను పుస్తకరూపంలో అందించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు.



ముఖరాగం పేరుతో తన జీవిత చరిత్ర పుస్తకం రానున్నట్లు మోహన్‌లాల్ తెలిపారు. "నా పుట్టినరోజు సందర్భంగా మీతో కొన్ని అద్భుతమైన విషయాలను పంచుకోవాలనుకుంటున్నాను. నా జీవితంలో జరిగిన ముఖ్యమైన విషయాలకు రచయిత భానుప్రకాశ్ అక్షరరూపం ఇచ్చారు. 'ముఖరాగం' పేరుతో ఈ పుస్తకం రానుంది. దీనికి మలయాళంలో నాకు అత్యంత ఇష్టమైన రచయిత వాసుదేవన్ నాయర్ ముందుమాట రాశారు. ఇందులో గత 47 సంవత్సరాల నా నట జీవితంలో జరిగిన ఎన్నో అంశాల గురించి వివరించారు. నా జీవిత చరిత్ర పుస్తకం రూపంలో (%వీశీష్ఠుఅశ్రీఖశ్రీ దీఆశీస్త్రశ్రీఖ-జూష్ట్రఎ%) రావాలని ఎంతోమంది కలలు కన్నారు. అవి ఇప్పుడు నిజమవుతున్నాయి. దాదాపు వెయ్యి పేజీల ఈ పుస్తకం డిసెంబర్ 25న విడుదల కానుంది" అని చెప్పారు.

ఇక ఇందులో మోహన్‌లాల్ నటనా ప్రయాణంతో పాటు.. ఆయన జీవితంలో జరిగిన ఎన్నో విషయాల గురించి వివరించారు. నిర్మాత, బ్రాండ్ అంబాసిడర్, లెఫ్టినెంట్ కల్నల్‌గా.. ఇలా మోహన్‌లాల్‌కు సంబంధించిన ముఖ్యమైన అంశాల గురించి రాశారు. ఆయన కుటుంబ చరిత్ర, బాల్యం, కెరీర్ ప్రారంభం, ఆయనలో స్ఫూర్తినింపిన వ్యక్తుల గురించి వివరించారు. 1960లో జన్మించిన మోహన్‌లాల్ 1978లో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ప్రయోగాత్మక చిత్రాలతో స్టార్‌గా ఎదిగారు. తన అద్భుతమైన నటనకు గాను ఐదుసార్లు జాతీయ అవార్డు అందుకున్నారు. తన కెరీర్ గురించి మోహన్‌లాల్ పలు సందర్భాల్లో చెప్పిన విశేషాలివి..

నలభై ఎనిమిదేళ్ల కెరీర్‌లో నేను సినిమాను ప్రేమించినంతగా దేన్నీ ప్రేమించలేదు. ఒక సినిమా సెట్స్ మీద ఉండగానే నాలుగైదు చిత్రాలకు ఓకే చెబుతుంటా. 'మరీ అంత రిస్క్ అవసరమా' అంటుంటారు ఇంట్లో వాళ్లు. నిజానికి నాకు విశ్రాంతి తీసుకోవడం, ఖాళీగా ఉండటమంటే అస్సలు నచ్చదు.

చిన్నప్పట్నుంచీ భారత సైన్యం అంటే ఎనలేని గౌరవం. అటువైపు వెళ్లకపోయినా సైనికుల జీవితాన్ని తెరమీద చూపాలనే ఉద్దేశంతో 'కీర్తిచక్ర', 'కురుక్షేత్ర' తదితర సినిమాలు తీశా.


నాకు ఎన్టీఆర్, ఏఎన్నార్ అంటే చాలా గౌరవం. ఎన్టీఆర్ నటుడిగానూ, ముఖ్యమంత్రిగానూ ఆయా రంగాల్లో తనదైన ముద్ర వేశారు. పేదల కోసం ఎంతో తపన పడ్డారు. ఏఎన్నార్‌తో 'గాండీవం' లో నటించడం ఓ గొప్ప అనుభూతి. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాలకు వస్తే చాలామంది 'గోరువంక వాలగానే గోకులానికి...' పాటను గుర్తు చేసుకుంటారు.

ఆ సమయంలో బాలకృష్ణ, ఏఎన్నార్‌లతో స్టెప్పులు వేసిన రోజులు కళ్లలో మెదులుతాయి.

ప్రస్తుతం మోహన్‌లాల్ 'కన్నప్ప' సినిమాతో పలకరించడానికి సిద్ధంగా ఉన్నారు. జూన్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ఆయన పాత్రను పరిచయం చేస్తూ ఓ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇందులో ఆయన 'కిరాత'గా కనిపించనున్నారు.

# అందానికి పట్టాభిషేకం.. 31 ఏళ్ల క్రితం ఫొటో షేర్ చేసిన సుస్మితాసేన్

సరిగ్గా 31 ఏళ్ల క్రితం మే 21న ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నవేళ సుస్మితాసేన్ అందాల కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. భారత్ తరఫున తొలిసారి విశ్వసుందరి కిరీటాన్ని దక్కించుకొని చరిత్ర సృష్టించారు. అందుకే తన జీవితంలో మే 21 ఎప్పటికీ ప్రత్యేకమే అంటారు నటి సుస్మిత. నేడు మరోసారి ఆ రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు.




" భారతదేశానికి చెందిన 18 ఏళ్ల అమ్మాయిని విశ్వానికి పరిచయం చేసిన చరిత్రాత్మక విజయం అది. ఆశకు మరింత బలాన్నిస్తూ.. ప్రేమను మరింత ముందుకునడిపిన రోజు. ప్రపంచమంతా పర్యటించడానికి జీవితంలో స్ఫూర్తినింపే ఎంతోమంది వ్యక్తులను కలిసే భాగ్యాన్ని పొందిన రోజు. ఈ విషయంలో దేవుడికి, మా అమ్మకు ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతూనే ఉంటాను. మిస్ యూనివర్స్ పోటీల్లో భారతదేశం తొలిసారి విజయం సాధించి 31 ఏళ్లు అయింది. ఈ సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు. నా దేశానికి ప్రాతినిధ్యం వహించే గౌరవం లభించినందుకు ఎప్పటికీ గర్వంగా ఉంటాను. పెద్ద కలలు కనండి.. వాటిని సాధ్యం చేసుకునేందుకు శ్రమించండి" అని పేర్కొన్నారు.

ఇక పోస్ట్ చూసిన అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ఆమెను ప్రశంసిస్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'మీరు ఎప్పటికీ విశ్వసుందరే' , 'మీరు ఎంతోమందికి ఆదర్శం' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం సుస్మిత షేర్ చేసిన ఫొటోలు మాత్రం ఇంటర్నెట్‌లో తెగ షేర్ అవుతున్నాయి.

# కొన్ని పాత్రలు గాయాలను కూడా కోరతాయి

%అన్యాయాన్ని ఎదిరించే పాత్రికేయురాలిగా గతేడాది 'ది సబర్మతి రిపోర్ట్'లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న కథానాయిక రాశీఖన్నా. షూటింగ్‌ల్లో జరిగే గాయాలను సైతం లెక్కచేయకుండా.. ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా నటీనటులు ఎంతటి సాహసాలైనా చేస్తుంటారు. తాజాగా నటి రాశీఖన్నా ఓ షూటింగ్‌లో గాయపడినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టును పంచుకుంది. "కొన్ని పాత్రలు అడగవు.. అవి డిమాండ్ చేస్తాయి. మీ శరీరాన్ని, మీ శ్వాసను, మీ గాయాలను కూడా కోరుకుంటాయి. మీరే తుపానుగా మారినప్పుడు ఉరుములకు భయపడతారా?" అంటూ పేర్కొన్నారు. మరి ఆమె ఏ షూటింగ్‌లో గాయాలపాలయ్యారో తెలియలేదు.



# మరోసారి 'మాయాబజార్'

ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా 'మాయాబజార్' ( మరోసారి ప్రేక్షకుల ముందుకొస్తోంది. శ్రీకృష్ణుడిగా ఎన్టీఆర్, అభిమన్యుడిగా ఏఎన్నార్, ఘటోత్కచుడుగా ఎస్వీ రంగారావు, శశిరేఖగా సావిత్రి నటించిన చిత్రమిది. కె.వి.రెడ్డి దర్శకత్వం వహించారు. విజయ ప్రొడక్షన్స్ పతాకంపై నాగిరెడ్డి, చక్రపాణి నిర్మించారు. ఈ చిత్రం విడుదలై 68 ఏళ్లయింది. ఈ నెల 28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బలుసు రామారావు 'మాయాబజార్' చిత్రాన్ని విడుదల చేస్తున్నారు . ఈ సందర్భంగా హైదరాబాద్‌లో వేడుక నిర్వహించారు.

ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్దన్, సినీ ప్రముఖులు రమేశ్‌ప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి, కె.అచ్చిరెడ్డి, వీరశంకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రమేశ్ ప్రసాద్ మాట్లాడుతూ "ఎన్టీఆర్ కుటుంబానికీ, మా కుటుంబానికీ చాలా దగ్గరి సంబంధం ఉంది. మా నాన్న ఎల్వీ ప్రసాద్, ఎన్టీఆర్ కలిసి తెలుగు సినీ పరిశ్రమకి ఎన్నో సేవలు అందించారు. 'మాయాబజార్' చిత్రాన్ని మా ఐమ్యాక్స్ థియేటర్‌లో పెద్ద తెరపై ప్రదర్శన కోసం బలుసు రామారావు అనుమతి కోరారు. అందుకు వెంటనే అంగీకరించా" అన్నారు. ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ "ఎన్టీఆర్ ఓ చరిత్ర. ఆయన నుంచి మనం ఎంతో నేర్చుకోవాలి. 'మాయాబజార్' ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు" అన్నారు.



# రాగులని మొలకల్లా చేసుకుని తింటే ఈ బెనిఫిట్స్ మీ సొంతం..






ప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలా

రాగులని ఫింగర్ మిల్లెట్స్ అని కూడా ఉన్నారు. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్స్ని తీసుకుంటే రక్తంలో చక్కెరస్థాయిలు తగ్గించడం నుంచి బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం వరకూ చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. రాగులని మొలకెత్తించి తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ముఖ్యంగా, ఎముకలు, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌లో కూడా హెల్ప్ చేస్తాయి. మొలకెత్తిన రాగులని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఎవరైనా మిల్లెట్స్‌ని ఆహారంగా తీసుకుంటే వారికి పోషకాలు లభిస్తాయి.

మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో రాగులు తినడం మంచిది. వీటిలోని శీతలీకరణ గుణం వేసవి తాపాన్ని చల్లబరుస్తుంది. అలాగే ఇది షుగర్ ఉన్నవారికి బెస్ట్ ఫుడ్. దీని వల్ల రక్తంలో చక్కెరని కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది.

షుగర్ ఉన్నవారికి రాగుల మొలకలు ఓ వరమనం చెప్పొచ్చు. ఇందులో పాలిఫెనాల్స్, డైటరీ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. కాబట్టి, ఇది షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేయడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. రాగుల్లోని పీచు రక్తంలో చక్కెర శోషణని నెమ్మదిస్తుంది. దీంతో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. కాబట్టి, కచ్చితంగా షుగర్ ఉన్నవారు రాగి మొలకల్ని తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది.

మొలకెత్తిన రాగుల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది వెయిట్‌లాస్‌కి మేలు చేస్తుంది. ఈ మొలకలు తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో కేలరీలని తగ్గిస్తాం. అతిగా తినరు. దీంతో బరువు తగ్గుతారు. పోషకాలు కూడా శరీరానికి అందుతాయి.

మొలకెత్తిన రాగుల్ని తీసుకుంటే రక్తహీనత సమస్య దూరమవుతుంది. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సాయపడుతుంది. మిల్లెట్స్‌ని ఆహారంలో చేర్చుకోవచ్చు. రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పాటు ఐరెన్ లెవల్స్ పెరిగి రక్తహీనత దూరమవుతుంది. ఇది మీ బాడీని హెల్దీగా, శక్తివంతంగా చేస్తుంది.

హై కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో స్ప్రౌటెడ్ మిల్లెట్స్ చాలా బాగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రాగుల మొలకల్ని తీసుకుంటే కొలెస్ట్రాల్ కంట్రోల్ అవుతుంది. ఎందుకంటే, ఇందులో అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్ ఫ్యాట్‌ని తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అమైనో యాసిడ్స్ కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఎండాకాలంలో జీర్ణవ్యవస్థ మందగించి గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. వేయించిన ఆహార పదార్థాలు, హెవీ ఫుడ్ తీసుకున్న తర్వాత గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి సమస్యలొస్తాయి. దీనికోసం మీరు బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన మిల్లెట్స్ తీసుకుంటే జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. దీని వల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాగి మొలకల్లో ఎక్కువ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని ప్రోత్సహించి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది.

ఈ మొలకల్ని మీరు నీరు, పాలతో ఉడికించి పంచదార, చిటికెడు ఉప్పు కలిపి తీసుకోవచ్చు. మీకు ఇష్టమైతే పండ్లు, డ్రై ఫ్రూట్స్ యాడ్ చేయొచ్చు.


మిల్లెట్స్ స్మూతీ..

పోషకాలు, రిఫ్రెష్ స్మూతీ కోసం మొలకెత్తిన రాగులని ఇష్టమైన పండ్లు, పెరుగు, కొద్దిగా తేనెతో కలిపి స్మూతీలా చేసుకుని తాగండి.

సలాడ్ : మొలకెత్తిన మిల్లెట్స్‌ని తాజా కూరగాయలు, ఆకుకూరలతో కలపి హెల్దీ సలాడ్‌లా తయారుచేసుకోవచ్చు.

ఇడ్లీ దోశ : వీటితో చక్కగా ఇడ్లీ, దోశల్లా తయారు చేసుకుని తినొచ్చు. దీని వల్ల మిల్లెట్స్‌లోని హెల్దీ బెనిఫిట్స్ అందుతాయి.

# రక్తం తగ్గినప్పుడు..



ప్రతి 120 రోజులకు ఒకసారి మన శరీరంలో రక్తకణాలు పుడుతూ ఉంటాయి. సాధారణంగా శరీర వ్యవస్థకు అవసరమైన రక్తాన్ని దేహమే తయారు చేసుకుంటుంది. కానీ పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు, ప్రమాదాల సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. రోగి రక్తహీనతకు గురవుతాడు. ఈ సమయంలో పోషకాహారం ద్వారా వేగంగా కోలుకోవచ్చు. ఇందుకు ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇనుమును శరీరం శోషించుకోవాలంటే విటమిన్-సి అవసరం. అలాగే ప్రొటీన్స్ కూడా హిమోగ్లోబిన్ తయారీకి ఎంతగానో ఉపయోగపడుతాయి.

గాయాలు త్వరగా మానేందుకూ సహకరిస్తాయి. అందుకే బెల్లం, ఎండుద్రాక్ష, ఎండు ఖర్జూర, దానిమ్మలాంటి వాటితో పాటు వివిధ పండ్లను తీసుకోవడం ద్వారా ఐరన్ ఎక్కువగా లభిస్తుంది. విటమిన్-సి కోసం బత్తాయి, దానిమ్మ, నిమ్మరసంలాంటివి తీసుకోవాలి. మాంసాహారులైతే చికెన్, మటన్, లివర్‌లలో ప్రొటీన్ బాగా దొరుకుతుంది. శాకాహారులు ప్రొటీన్ కోసం మొలకెత్తిన గింజలు, పప్పులు, సోయా, పనీర్ తీసుకోవచ్చు. గాయాలుఉన్నప్పుడు పప్పులు తింటే చీము వస్తుందన్నది అపోహ మాత్రమే. పైగా వీటిలోని ప్రొటీన్లు గాయాల్ని త్వరగా మాన్పేందుకు తోడ్పడతాయి.

# ఫ్రెంచ్ ఫ్రైస్ తింటే ఆందోళన!



ఫ్రెంచ్ ఫ్రైస్ తినేవారు నిరాశ, నిస్పృహ, ఆందోళనకు గురవుతున్నట్టు తాజా అధ్యయనంలో వెల్లడైంది. చైనాకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయన ఫలితాన్ని వెలువరించారు. దీన్ని అమెరికాకు చెందిన ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్స్ (పీఎన్ఏఎస్) జర్నల్‌లో ప్రచురించారు. 1,40,728 మందిపై పదకొండేండ్ల పాటు ఈ పరిశోధన కొనసాగింది.

ఫ్రెంచ్ ఫ్రైస్ తిన్నవారు తినని వారితో పోలిస్తే 12 శాతం అధికంగా ఆందోళనకు గురయ్యే అవకాశం ఉన్నట్టు ఇందులో తేలింది. నిరాశ, నిస్పృహకు 7 శాతం అధికంగా లోనయ్యే ఆస్కారం ఉన్నట్టు వివరించారు. వేయించిన పదార్థాలు తింటున్న వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారా లేక మానసిక ఆందోళనకు గురైనవారు వేయించిన పదార్థాలకు ఆకర్షితులవుతున్నారా? అనేది తెలియాల్సి ఉంది.

# దాల్చినచెక్కలో క్యాన్సర్

మసాలా దినుసుగా వంటకాల్లో ఎక్కువగా వాడే దాల్చిన చెక్కలో రోగ నివారణ గుణాలున్నాయని ఆయుర్వేద వైద్యం ఎప్పుడో తేల్చింది. కాగా అల్లోపతి వైద్యంలో కూడా దాల్చిన చెక్క ద్వారా మొండి రోగాలను నియంత్రించవచ్చని తాజా అధ్యయనాలు తెలుపుతున్నాయి.

# కాలుష్యానికి ఆవిరి మంత్రం



పల్లెల్లో నివసించేవాళ్లు ఎక్కువ కాలం జీవిస్తారని, క్యాన్సర్లు వచ్చే అవకాశం తక్కువని భావిస్తుంటారు. ఇందులో నిజం లేకపోలేదు. దీనికి కారణం చాలావరకు స్వచ్ఛమైన గాలే. పట్టణాల్లో కాలుష్యం ఎక్కువ. నగరాలు, మహా నగరాల్లో నివసించిన వారి ఊపిరితిత్తుల్లోని లింఫు గ్రంథుల్లో నల్లటి కాలుష్య కారకాలు ఉంటున్నట్టు శవ పరీక్షల్లో తేలింది. ఇవి రోగనిరోధక కణాలు, హానికారక సూక్ష్మక్రిములను మింగే మాక్రోఫేజస్ పనితీరును తగ్గిస్తాయి. దీంతో తరచూ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తలెత్తటమే కాదు.. క్యాన్సర్ ముప్పూ పెరుగుతుంది. కాలుష్యాన్ని తగ్గించగలిగితే దీంతో ముడిపడిన జబ్బులూ తగ్గుముఖం పడతాయి. అలాగే క్రమం తప్పకుండా ముఖానికి ఆవిరి పట్టటమూ మంచిదే. ఇది శ్వాసనాళం నుంచి కాలుష్య కారకాలు తొలగిపోయేలా చేస్తుంది. ఫలితంగా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తలెత్తే అవకాశమూ తగ్గుతుంది. కాబట్టి గాలి కాలుష్యం అధికంగా ఉండే చోట్ల నివసించే వారు రోజుకు ఒకట్రెండు సార్లు ముఖానికి ఆవిరి పట్టుకోవటం ఎంతైనా మంచిది.

# మధుమేహానికి మంచి మందేది?



మధుమేహం చికిత్స అనగానే డాక్టర్లు ముందుగా ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామంతో పాటు మెట్‌ఫార్మిన్ మందు సూచిస్తారు. అప్పటికీ గ్లూకోజు మోతాదులు తగ్గకపోతే రెండో మందును జోడిస్తారు. అయితే ఈ అదనపు మందుల్లో ఏది మంచిది? ఏది బాగా పనిచేస్తుంది? అనే దానిపై శాస్త్రవేత్తలు ఇటీవల ఒక అధ్యయనం నిర్వహించారు. మెట్‌ఫార్మిన్‌తో పాటు సిటాగ్లిప్టైడ్, లిరాగ్లుటైడ్, గ్లిమిపిరైడ్, ఇన్సులిన్ గ్లార్జైన్ యూ-100 మందులో ఏదో ఒకదాన్ని ఇచ్చి ఐదేళ్ల పాటు పరిశీలించారు. ఇవన్నీ గ్లూకోజు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు తేల్చారు. మిగతావాటితో పోలిస్తే లిరాగ్లుటైడ్, ఇన్సులిన్ గ్లార్జైన్ ఒకింత ఎక్కువ ప్రభావం చూపుతున్నట్టు గుర్తించారు. అయితే అధ్యయనం ముగిసేసరికి నాలుగింట మూడొంతుల మందిలో ఇంకా గ్లూకోజు నిర్ణీత మోతాదుల స్థాయికి చేరకపోవటం గమనార్హం. రక్తంలో గ్లూకోజు, గుండెజబ్బు, ఇతర సమస్యల విషయంలోనూ మందుల ప్రభావాల్లో తేడాలు కనిపించాయి. ఉదాహరణకు- లిరాగ్లుటైడ్ లేదా ఇన్సులిన్ గ్లార్జైన్ వాడినవారిలో గ్లూకోజు మోతాదులు ఎక్కువ కాలం నిర్ణీత లక్ష్యాలకు చేరుకున్నాయి. కానీ లిరాగ్లుటైడ్ వాడినవారికి జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం పెరిగింది. మధుమేహ నియంత్రణలో ఆయా వ్యక్తులకు అనుగుణంగా మందుల ఎంపికపై నిర్ణయం తీసుకోవటానికి ఈ అధ్యయన ఫలితాలు తోడ్పడగలవని భావిస్తున్నారు.

# నీరెప్పుడు తాగాలి?.. ఎంత తాగాలి?



మెదడు పనితీరు మెరుగవుతుంది. ఉత్సాహం పెరుగుతుంది. బరువు తగ్గుతుంది. వ్యాయామం చేస్తున్నప్పుడు చెమట రూపంలో కోల్పోయిన నీరు భర్తీ అవుతుంది. ఇలా చెప్పుకొంటూ పోతే నీరు తాగటం వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో. మరి నీళ్లు తాగటానికి మంచి సమయం ఏది?

ఉదయం నిద్ర లేచాక ముందుగా గ్లాసు నీరు తాగటం మంచిది. ఇందులో కాస్త నిమ్మరసం కలుపుకొంటే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం సైతం లభిస్తాయి. రోజంతా హుషారుగా ఉండొచ్చు.

వేళ కాని వేళ ఆకలి వేస్తున్నట్టు అనిపించినా ముందు కాసిన్ని నీళ్లు తాగటం ఉత్తమం. ఆకలి, దాహం.. రెండింటి ప్రేరేపకాలను మెదడు ఒకేలా గ్రహిస్తుంది. కాబట్టే చాలాసార్లు ఆకలి, దాహం మధ్య తేడా తెలియదు. నీళ్లు తాగాక కొద్ది నిమిషాల తర్వాత ఆకలి తగ్గితే దాహం వేసిందనే అర్థం. దీంతో అనసరంగా తినటాన్ని అరికట్టొచ్చు.

విరేచనాలు, వాంతులు, జ్వరం మూలంగా ఒంట్లోంచి చాలా నీరు వెళ్లిపోతుంది. వీటి లక్షణాలు ఆరంభమవుతున్న దశలోనే.. దాహం వేయకపోయినా కూడా తరచూ నీళ్లు తాగటం మంచిది. దీంతో జబ్బుల నుంచి త్వరగా కోలుకోవచ్చు. సాయంత్రం వేళల్లో నిరుత్సాహంగా, బడలికగా అనిపించినప్పుడు చాలామంది కాఫీ, టీ వైపు చూస్తుంటారు గానీ ముందుగా ఓ గ్లాసు నీరు తాగటం మేలు. దీంతో మెదడు చురుకుగా పనిచేస్తుంది. మూడ్ మెరుగవుతుంది.

తలనొప్పిగా అనిపించినప్పుడూ నీళ్లు తాగి చూడొచ్చు. ఎందుకంటే ఒంట్లో నీటిశాతం తగ్గినప్పుడు తలనొప్పి ప్రేరేపితమయ్యే అవకాశముంది.

మంచి ఆరోగ్యానికి నీరు అత్యంత అవసరం. మరి రోజుకు ఎంత నీరు తాగాలి? అందరికీ ఒకే నియమం సరిపోదు. మన శరీరానికి ద్రవాలు ఎందుకు అవసరమనేది తెలుసుకుంటే రోజుకు ఎంత నీరు తాగాలనే అంచనాకు రావొచ్చు. ప్రతీ కణం, కణజాలం, అవయవం సరిగా పనిచేయటానికి నీరు తప్పనిసరి.


ఉదాహరణకు- మూత్రం, చెమట, మలం ద్వారా మలినాలు బయటకు పోవటానికి.. శరీర ఉష్ణోగ్రత నార్మల్‌గా ఉండటానికి.. కీళ్లు తేలికగా కదలటానికి.. సున్నితమైన కణజాలాలు దెబ్బతినకుండా ఉండటానికి నీరు తోడ్పడుతుంది. ఒంట్లో నీటి శాతం తగ్గితే ఇలాంటి పనులన్నీ మందగిస్తాయి. కొద్దిపాటి నీరు తగ్గినా శక్తి, ఉత్సాహం సన్నగిల్లుతాయి. అలసట ముంచుకొస్తుంది. కాబట్టి తగినంత నీరు తాగటం ప్రధానం.

రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలనేది సాధారణ సిఫారసు. అయితే ఎంత నీరు అవసరమనేది మన ఆరోగ్యంతో పాటు ఉష్ణోగ్రత, మన శారీరక శ్రమ, పనుల వంటి వాటి ఆధారపడి ఉంటుంది. తగినంత నీరు తాగుతున్నామా? లేదా? అనేది గుర్తించటానికి తేలికైన మార్గం మూత్రం రంగు. మామూలుగానైతే ఇది లేత పసుపు రంగులో ఉండాలి. ఏమాత్రం ముదురు రంగులోకి మారినా తగినంత నీరు తాగటం లేదనే అర్థం.

నీరు తాగటానికి దాహం వేసేంతవరకు ఆగటం సరికాదు. మనకు దాహం వేసే సరికే ఒంట్లో నీటి శాతం తగ్గిపోయి ఉంటుందని తెలుసుకోవాలి. కాబట్టి అప్పుడప్పుడు గొంతు తడిచేసుకుంటూ ఉండాలి.

# విరేచనాలకు అరటికాయ

అవును.. మంచి ఆహారం మందుగానూ పనిచేస్తుంది. ఇది జబ్బులను పూర్తిగా నయం చేయలేకపోవచ్చు గానీ కొన్ని పదార్థాలు లక్షణాల తీవ్రత తగ్గటానికి తోడ్పడే మాట నిజం. శరీరానికి కొత్త శక్తిని కల్పించి త్వరగా కోలుకునేలా చేస్తాయి. ఉదాహరణకు- అరటికాయనే తీసుకోండి. విరేచనాలు తగ్గటానికివి బాగా తోడ్పడతాయి. వీటిల్లో కఠినమైన పిండి పదార్థముంటుంది. చిన్నపేగులు దీన్ని త్వరగా గ్రహించుకోలేవు. ఇది మంచి బ్యాక్టీరియాకు ఆహారంగానూ ఉపయోగపడుతుంది. చెడు బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. అరటికాయల్లో పొటాషియం వంటి ఎలెక్ట్రోలైట్లు దండిగా ఉంటాయి. విరేచనాలతో కోల్పోయిన ఎలెక్ట్రోలైట్లు భర్తీ కావటానికివి తోడ్పడతాయి. ఇక తేనె గురించి చెప్పుకోవాలంటే చాలానే ఉంది. అనాదిగా ఔషధంగా వాడుతూనే వస్తున్నాం. ఇది వాపును తగ్గిస్తుంది. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. హానికర బ్యాక్టీరియాను చంపుతుంది. వైరల్ ఇన్‌ఫెక్షన్లతో పోరాడే యాంటీబాడీలూ తేనెలో పుష్కలంగా ఉంటాయి. నియాసిన్, విటమిన్ సి వంటి విటమిన్లు.. క్యాల్షియం, ఐరన్ వంటి ఖనిజాలు కూడా లభిస్తాయి. ఇవన్నీ శక్తిని పెంచేవే. గోరువెచ్చటి నీటిలో రెండు చెంచాల తేనె కలిపి తాగితే దగ్గు తగ్గుముఖం పడుతుంది కూడా.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy